జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 127 విశాఖపట్నం | శుక్రవారం 22 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

## జనవరి 26న
# బహుజన మాక్ అసెంబ్లీకి సర్వం సిద్ధం



హైదరాబాద్ (ప్రజాపాలన) : అసెంబ్లీ అంటే శాసనాలను తయారు చేసి, వాటి అమలుకై కృషి చేసే ప్రజాప్రతినిధుల సభ ,ఒక రకంగా చెప్పాలంటే రాష్ట్ర భవిష్యత్తు ని నిర్మించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులకు అవకాశంగా ఇచ్చిన వేదిక, నిస్వార్థంగా, నిజాయితీగా ఉన్న ప్రజాప్రతినిధులు దీన్నొక దేవాలయంగా భావిస్తారు. మరి అలాంటి చోట మనదేశంలో అధికంగా ఉన్న మన బహుజన ప్రజాప్రతినిధులు మన బహుజన సమస్యలు పరిష్కరించడంలో ఎంతవరకు సఫలీకృతం అవుతున్నారు. అన్నదానికి దృశ్యరూపమే ఈ మాక్ అసెంబ్లీ. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ వారు,పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి, స్నేహ సంస్థలు సంయుక్తంగా విజయవాడ మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జనవరి 26వ తేదీన మాక్ అసెంబ్లీని నిర్వహించడానికి నకలన న్నాహాలు పూర్తి చేశారు.

### అసలు ఈ మాక్ అసెంబ్లీ అంటే ఏంటి?

మన అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతీ రాష్ట్రానికి ఒక శాసనసభ ,శాసన మండలి ని ఆయా రాష్ట్రాల స్థితి గతులు,రాష్ట్రాన్ని పరిపాలించడానికి చేయాల్సిన శాసనాలను తీసుకు రావడానికి,రాష్ట్రంలో ఉన్న ప్రజాసమస్యలపై చర్చించడానికి మన రాజ్యాంగం ప్రజాప్రతినిధులకు ఇచ్చిన వేదిక నే శాసనసభ (అసెంబ్లీ) అంటారు. ఈ అసెంబ్లీ ని నిర్వహించడానికి ఒక స్పీకర్, అధికారపక్ష నేత అంటే ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు, సభ్యులు, మిగతా పార్టీల సభ్యులు ఎలా ఉంటారో ఆలాంటి వారిని సాధారణ ప్రజానీకంతో దృశ్యరూపంగా మలచి ఏయే ప్రజాప్రతినిది చర్చల్లో ఎలా స్పందిస్తున్నారో కంటికి కట్టినట్లు చూపించడమే ఈ మాక్ అసెంబ్లీ. మన అసెంబ్లీ లో జరిగిన విధంగా వాడీ వేడి చర్చలు, వాకౌట్లు,ప్రశ్నోత్తరాల సమయాలు లాంటివి సాధారణ ప్రజలు ఎం ఎల్




ఏ లు,ఎం ఎల్ సి లను అనుకరిస్తూ సాగుతుంది.

### బహుజన మాక్ అసెంబ్లీ ఆవశ్యకత




పేరుకు మాత్రమే మనదేశంలో బహుజనుల జనాభా అధికం మరి వారి సమస్యలపై మన చట్టసభలు అందులో సభ్యులు ఎలా స్పందిస్తున్నారో ఈ మాక్ అసెంబ్లీ ద్వారా ప్రజలకు విస్పష్టంగా చూపించడమే ఈ మాక్ అసెంబ్లీ ప్రధాన ఉద్దేశ్యం. బహుజన సమస్యలు ఎంత వరకు పరిష్కరించబడ్డాయి,అసలు మన బహుజన ప్రజాప్రతినిధులు ఎంత వరకు కష్టపడుతున్నారు వారి కష్టాన్ని ఈ మాక్ అసెంబ్లీ లో వీక్షించొచ్చు. సభాకార్యక్రమాలు, సభా

### బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండా
### బహుజనుల రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

సాంప్రదాయాలు అందులో మన బహుజన నాయకులకు దక్కుతున్న అవకాశాలు ఎంత అనేది ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

**ఎంత మంది పాల్గొంటారు?**

ఆంధ్రప్రదేశ్ కి సంబంధించి అసెంబ్లీ లో ప్రజాప్రతినిధులు 175 మంది ఎమ్మెల్యేలు,90 మంది ఎమ్మెల్సీలు, ప్రత్యేకంగా ఎస్ సి ఎమ్మెల్యేలు 35 మంది, ఎస్ టి ఎమ్మెల్యేలు 15, ముస్లింలు 17, క్రిస్టి యన్‌లు10, బుద్ధిస్ట్ లు 10 మంది పాల్గొంటారు. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ లక్ష్యాలు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ లక్ష్యాలు ప్రధానంగా బహుజనులకు రాజ్యాధికారం బహుజన సమస్యల కు సత్వర పరిష్కారం. బిసి, ఎస్ సి,ఎస్‌టిలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేయాలి. మహి ళలకు అన్నింటా 50శాతం రిజర్వే షన్లు కల్పించాలి. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఎస్ సి లకు మత స్వేచ్ఛ కల్పించాలి. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించాలి. లాంటివి కొన్ని ప్రధాన డిమాండ్ లు గా ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్, పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి, స్నేహా సంస్థలు సంయుక్తం గా నిర్వహిస్తున్నాయి. నిస్వార్థంగా, బహుజనోద్ధరణకు,బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా తలపెట్టిన ఇటువంటి గొప్ప కార్యక్రమాలకు సహకరిద్దాం, వీలయినంత తోడ్పాటును అందిద్దాం.

# రేషన్ డోర్ డెలివరీ వాహనాలు ప్రారంభం

*జెండా ఊపి ప్రారంభించిన సీఎం జగన్*



విజయవాడ, జనవరి 21 (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పౌరసరఫరాలశాఖ కొత్త వాహనాలను ప్రారంభించారు. గురువారం ఉదయం కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన 2,500 రేషన్ డోర్ డెలివరీ వాహ నాలను విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. మిగిలిన జిల్లాలకు కేటాయించిన వాహనాలను మంత్రులు ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9,260 వాహానాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్ర వరి 1వతేదీ నుంచి నాణ్యమైన రేషన్ బియ్యం డోర్ డెలివరీ కోసం ఈ వాహనాలు సిద్ధమయ్యాయి. లబ్ధిదారులకు నాణ్యమైన, మెరుగు పరచిన బియ్యాన్ని ఇంటివద్దే అందచేసేందుకు ఏటా రూ.830 కోట్లు అదనంగా వెచ్చిస్తూ పథకాన్ని రూపొందించారు.

# పంచాయతీ ఎన్నికలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్

అమరావతి, జనవరి 21 (ప్రజా పాలన) : స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం ఏపీలో మరింత హాట్‌టాపిక్‌గా మారిపోయింది. తాజాగా... స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారంలో జగన్ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు షాకిచ్చింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై రెండు రోజులు విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుపుకోవచ్చు అని హైకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చేసింది ఎన్నికల సంఘం. పంచాయతీ




సుప్రీంకోర్టుకు ఏపి 'పంచాయితీ' 2లో..

ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోగా.. నాలుగు దశల్లో ఏపీ పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టేసిన హైకోర్టు.. ఎవరికీ ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఆదేశించింది.

# టీడీపీ కార్యకర్తలా నిమ్మగడ్డ పనిచేస్తున్నారు..

### ఎంపీ మోపిదేవి వెంకటరమణ




గుంటూరు, జనవరి 21 (ప్రజా పాలన) : ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ టీడీపీ కార్యకర్తలా పనిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ ధ్వజమెత్తారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా వ్యాక్సినేషన్ సమయంలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదంటున్నారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ ఆఫీసు నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను ఎస్ఈసీ నిమ్మగడ్డ అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కొన్ని సందర్భాలలో కోర్టులో

మిగతా 2లో..

# అమెరికాను నడిపించనున్న భారత బృందం

*బైడెన్ బృందంలో 20 మంది భారత సంతతి వ్యక్తులు.. వీరిలో 14 మంది మహిళలే*



వాషింగ్టన్ : అమెరికాకు 46వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జో బైడెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందే తన యంత్రాంగాన్ని సిద్ధం చేసుకున్నా రు. ఇక ఉపాధ్యాక్షురాలిగా భారత సంతతి మహిళ కమలా హారిస్‌ను ఎన్నుకున్న బైడెన్.. తన టీమ్‌లో పలువురు భారతీయ అమెరికన్‌లకు కీలక బాధ్యతలు అప్పగించారు. బైడెన్ యంత్రాంగంలో 20 మంది భారత సంతతి అమెరికన్లకు చోటు దక్కగా.. వీరిలో 13 మంది మహిళలే కావడం విశేషం. వీరిలో 17 మంది వైట్‌హౌస్‌లో అత్యంత శక్తివంతమైన పాత్ర పోషించనున్నా రు. అమెరికా జనాభాలో భారత సంతతి వాటా ఒకశాతం కంటే తక్కువే అయినా, అగ్రరాజ్యం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్న ఈ వర్గానికి బైడెన్ తన బృందంలో పెద్దపీట వేశారు. అలాగే, తన టీమ్‌లో వివిధ మూలాలున్న వ్యక్తులకు అవకాశం కల్పించి అమెరికా చరిత్రలోనే అత్యంత వైవిధ్యం కలిగిన పాలకవర్గాన్ని సమకూర్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలోనే భారతీయ అమెరికన్లకు తన బృందంలో పెద్దపీట వేయనున్నట్లు బైడెన్ సంకేతాలిచ్చారు. ఉపాధ్యక్ష అభ్యర్థిగా భారత సంతతి మహిళ కమలా హారిస్‌ను ఎంపికచేసి, అందర్నీ బైడెన్ ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ ఎంపిక ఆయన విజయంలో కీలక పాత్ర పోషించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. కేవలం భారతీయ అమెరికన్లే కాదు, ఆసియా సంతతి మొత్తం బైడెన్ వెంట నిలిచింది.



## టీడీపీ కార్యకర్తలా నిమ్మగడ్డ పనిచేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

కూడా నిమ్మగడ్డ రమేష్ తీసుకుంటున్న నిర్ణయాలను సమర్థిస్తూ తీర్పులు అనుకూలంగా రావటం బాధాకరమన్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తామని ఎంపీ మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టుకు ఎపి 'పంచాయితీ'



**ఢిల్లీ, జనవరి 21 (ప్రజాపాలన) :** ఎపి పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ముఖ్యంగా వ్యాక్సినేషన్ సమయంలో ఎన్నికల నిర్వహణ కష్టమని, హైకోర్టు ఆదేశాలను రద్దు చేయాలని అందులో పేర్కొంది. ఎస్ఈసీ అప్పీల్‌పై హైకోర్టులో రెండురోజుల పాటు విచారణ జరిగింది. అనంతరం తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. ఈ క్రమంలోనే గురువారం ఉదయం హైకోర్టు తీర్పును వెలువరించింది. పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. ఎన్నికలను ఆపేందుకు సరైన కారణాల్లేవని, ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించింది. దీంతో రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

## ఎమ్మెల్సీగా పోతుల సునీత ఎన్నిక

### ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి



**తాడేపల్లి, జనవరి 21 (ప్రజాపాలన) :** వైఎస్సార్‌సీపీ శాసన మండలి సభ్యురాలిగా పోతుల సునీత ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, శాసనసభ డిప్యూటీ సెక్రటరీ పీవీ సుబ్బారెడ్డి తన కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాన్ని పోతుల సునీతకు గురువారం అందజేశారు. శాసన సభ్యుల కోటాలో జరిగిన ఉప ఎన్నికల్లో పోతుల సునీత ఒక్కరే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దీంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పీవీ సుబ్బారెడ్డి ప్రకటించి, ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

## గృహనిర్బంధంలో కన్నా లక్ష్మీనారాయణ



**గుంటూరు జనవరి 21 (ప్రజాపాలన) :** బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణను పోలీసులు గృహనిర్బంధంలో వుంచారు. అయనను డిజిపి కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా నిర్బంధించారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చెబుతున్నా. అందుకు నిదర్శనమే గృహ నిర్బంధాలు. ఏడాదిన్నర కాలంగా రాష్ట్రంలో హిందూ ఆలయాల పై దాడులు జరుగుతున్నాయి. దాడులు ఎందుకు జరుగుతున్నాయో ప్రభుత్వం చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి ప్రభుత్వాన్ని నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చూడలేదని అన్నారు. ఏపీలో పోలీసు వ్యవస్థ చాలా ఆదర్శనీయంగా ఉండేది. కానీ వైకాపా నేతలు చెప్పినట్లు నడుచుకోవాలనటం వల్లే ఈ పరిస్థితి. ప్రభుత్వ చేతకానితనానికి మంత్రులు దూషణలే నిదర్శనం. సంక్షేమ పథకాలు డబ్బులు పంచి మళ్లీ ఎన్నికల్లో గెలవొచ్చని భావిస్తున్నారు. ఇవేవీ వారి సొంత డబ్బులు కావు. నిజమైన ఫ్యాక్షనిస్ట్ ఎలా ఉంటారో ఇప్పుడు చూస్తున్నాం. విగ్రహాల ధ్వంసానికి కారకులు ఎవరో ప్రభుత్వం వారం లోగా చెప్పాలి. ప్రభుత్వానికి సమర్థత ఉంటే అసలు దోషులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేసారు. తప్పించుకునేందుకే బిజేపి పార్టీ పై నేపం వేస్తే సరిపోదు. ప్రభుత్వ అండదండలతోనే విగ్రహాల ధ్వంసం జరుగుతోందని అయన ఆరోపించారు.

### జాతీయ ప్రాణిగా గోమాతను ప్రకటించాలి

**తిరుమల జనవరి 21 (ప్రజాపాలన) :** జాతీయ ప్రాణిగా గోమాతను ప్రకటించాలని టిటిడి పాలక మండలి సభ్యులు శివకుమార్ డిమాండ్ చేసారు..ఇవాళ ఉదయం వి.ఐ.పి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు..అనంతరం ఆలయ. వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో గో హత్యలు అధికంగా జరుగుతున్నాయని, గోమాతను జాతీయ జీవిగా ప్రకటించే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించాలని కోరారు..అక్రమంగా నడుపుతున్న కళేబరాలను మూసి వేయాలని తెలంగాణ సీఎం ఆదేశాలివ్వాలని డిమాండ్ చేసారు..చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి బహదూర్ పురం మల్లన ఆలయం వరకు జనవరి 24వ తేదీ గో మహా యాత్ర చేపట్టనున్నట్లు శివకుమార్ తెలిపారు..

# చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి అప్పలరాజు




**టెక్కలి, జనవరి 21 (ప్రజాపాలన) :** రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసానికి పాల్పడింది తమ పార్టీ వారేనని తెలిసి సిగ్గు పడాల్సింది పోయి, తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తావా అంటూ చంద్రబాబుపై మత్స్యశాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. సంతబొమ్మాళి మండలంలో నంది విగ్రహాన్ని తొలిగిస్తూ అడ్డంగా బుక్కైన తెలుగు తమ్ముళ్లను వెనకేసుకురావడంపై మంత్రి స్పందిస్తూ.. విగ్రహన్ని తమవాళ్లే తీసారని చంద్రబాబు దమాయించడం సిగ్గుచేటని అన్నారు. విగ్రహాన్ని తొలగిస్తే తప్పేంటని ప్రశ్నించిన ప్రతిపక్ష నేత తీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేవతా విగ్రహాలను రాళ్ళనుకుంటున్నారా అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. తాము విగ్రహాలను దేవుని ప్రతి రూపాలుగా భావించి, పూజిస్తామని ఆయన తెలిపారు.

ఏ ఎండకు ఆ గొడుగు పట్టే చంద్రబాబు అసలు హిందువేనా అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇది పద్ధతి కాదని ఆయనకు చెప్పేవారెవరూ లేరా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఇంకా తానే ముఖ్యమంత్రినన్న భ్రమలో చంద్రబాబు ఉన్నారని, ఆయన్ను అర్జెంట్‌గా మానసిక వైద్యుడికి చూపించాలని మంత్రి సూచించారు. మానసిక రోగంతో బాధపడుతున్న వారు రాజకీయాలకు అనర్హులని, ఇలాంటి వారు రాజకీయాల్లో కొనసాగితే రాష్ట్రానికి ఎంతో ప్రమాదమని ఆయన వ్యాఖ్యానించారు. కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నది తనే అని బహిర్గతమైనా, ధర్మపరిరక్షణ పేరుతో యాత్ర నిర్వహించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.

## తెదేపా బీసీ నాయకులపై వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

### నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, ప్రజాపాలన :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బిసి సీనియర్ నాయకులు పై వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం కళా వెంకట్రావు అరెస్టుకు నిరసన తెలియజేశారు. బీసీ మాజీ మంత్రులు పై జరుగుతున్న అక్రమ అరెస్టులను ఆయన ఖండించారు. నాటకీయ పరిణామాల మధ్య తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కళా వెంకట రావు ను విజయనగరం పోలీసులు విచారణ పేరుతో అక్రమంగా తీసుకెళ్లి ఇబ్బంది పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ వైకాపా ప్రభుత్వం పాలన చేయడం తగదని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇమిడిశెట్టి కాశయ్య,కొల్లి బ్రహ్మయ్య,పులిమి రామిరెడ్డి, వాసిరెడ్డి రవి, ఎన్నం శివారెడ్డి,బడే బాబు,శాఖమూరి మారుతి, యాడ్స్ వలి,మన్నన్ షరీఫ్,గడ్డం కరీముల్లా, మీరవాలి,కోరనేపాటి సంజీవరావు, చల్లా సుబ్బారావు, పొత్తూరి శ్రీను, నాగూర్, రఫీ,కొంగర రమేష్, సుభాని,కావూరి శ్రీను,నజీర్, మస్తాన్, యర్రగుంట్ల రమేష్, సైదమ్మా,ఐలా గోపి,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎస్‌తో సైనికాధికారి భేటీ

**అమరావతి జనవరి 21 (ప్రజా పాలన) :** ఆంధ్రా సబ్ ఏరియా డిప్యూటీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ బ్రిగేడియర్ అభిజిత్ చంద్ర అమరావతి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యా నాథ్ దాస్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా బ్రిగేడియర్ అభిజిత్ చంద్ర మాట్లాడుతూ ఎక్స్ సర్వీస్ మెన్ ఆసుపత్రి (పాలిక్లినిక్)నిర్మాణానికి కృష్ణా జిల్లాలో ముఖ్యంగా విజయవాడ సమీపంలో మచిలీపట్నం జాతీయ రహదారి మార్గంలో స్థలం కేటాయించాలని సిఎస్ కు విజ్ఞప్తి చేశారు.అలాగే సైనిక్ ఆరామ్ అతిథిగృహ నిర్మాణానికి కూడా తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అంతేగాక ఈపాలిక్లినిక్ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ కు ఆయన విజ్ఞప్తి చేశారు.ఎక్స్ సర్వీస్ మెన్ ఆసుపత్రి కరెంట్ బిల్లుల విషయాన్ని కూడా బ్రిగేడియర్ అభిజిత్ చంద్ర సిఎస్ దృష్టికి తెచ్చారు.అదే విధంగా గుంటూరు జిల్లా నరసరావుపేట వద్ద ఆర్మడ్ ఫోర్సెస్ కు చెందిన నాగిరెడ్డి, గోవిందరెడ్డిలకు సంబంధించిన ఇళ్ళకు నష్టం కలిగించిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సిఎస్ దృష్టికి తెచ్చారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ మాట్లాడుతూ ఎక్స్ సర్వీస్ మెన్ ఆసుపత్రి నిర్మాణ పనులను పోలీస్ హౌసింగ్ నిర్మాణ సంస్థ ద్వారా చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు సంబందించి వెంటనే తగిన ప్రతిపాదనలను ఇవ్వాలని బ్రిగేడియర్ అభిజిత్ చంద్రకు సిఎస్ సూచించారు.నరసరావుపేట వద్ద ఆర్మడ్ ఫోర్సెస్ కు చెందిన సిబ్బంది ఇళ్లకు నష్టం కలిగించిన వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలక్టర్ కు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. ఆంధ్రా సబ్ ఏరియా ప్రాంతంలో మాజీ సైనికుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను సిఎస్ ఆదిత్యానాద్ దాస్ బ్రిగేడియర్ అభిజిత్ చంద్రను అడిగి తెల్సుకున్నా రు. అనంతరం ఆంధ్రా సబ్ ఏరియా తరుపున సిఎస్ ఆదిత్యా నాథ్ దాస్ కు,ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి అభిజిత్ చంద్ర జ్ఞాపికలను అందించారు.

## రోడ్డు ప్రమాదంలో 17 మందికి గాయాలు

**గుంటూరు జనవరి 21 (ప్రజాపాలన) :** గుంటూరు జిల్లా వినుకొండ మండలం చీకటీగలపాలేం వద్ద ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిహేడు మందికి స్వల్ప గాయాల య్యాయి. ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలాయి. గురువారం తెల్లవారు జామున ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఓవర్ టేక్ చేసే సమయంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో పదిహేడు మందికి స్వల్ప గాయాలు కాగా,ఆర్టీసీ బస్సు డ్రైవర్ కి మరోక ప్రయాణికుడుకి తీవ్ర గాయాలయ్యాయి,విరిని ప్రథమ చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు, తీవ్ర గాయాలు అయిన వారిని గుంటూరు తరలించారు. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి ఆర్టీసీ డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ప్రకాశం జిల్లా వింజమూరుకు వెళుతున్న బస్సు, కారంపూడి నుంచి నంద్యాల వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది.

## చంద్రబాబు తీరుపై మంత్రి అవంతి ఫైర్



**విశాఖపట్టణం, జనవరి 21 (ప్రజాపాలన) :** ఏ మంచి కార్యక్రమం చేపట్టినా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిరసనలకు పిలుపునివ్వడం అలవాటు అని మంత్రి అవంతి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. రేషన్ రవాణా ట్రక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్న సమయంలో చంద్రబాబు ఉద్దేశపూర్వకంగా నిరసనలకు పిలుపునిచ్చారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టి మరల్చేందుకు నిరసనలకు పిలుపునిస్తున్నారని మండిపడ్డారు. కళా వెంకట్రావు వ్యవహారంలో పోలీసులు చట్టం ప్రకారం వ్యవహరించారని తెలిపారు. ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేయడం చంద్రబాబుకు అలవాటు అని పేర్కొన్నారు. రాముడిని చూడటానికి బూట్లు వేసుకుని వెళ్లిన సంస్కారం చంద్రబాబుది అని చెప్పారు. విజయసాయిరెడ్డిపై హత్యాయత్నం జరిగిందని.. బుల్లెట్ ప్రూఫ్ వాహనం లేకపోతే విజయ సాయిరెడ్డి ప్రాణానికే ప్రమాదం వాటిల్లేదని మంత్రి అవంతి ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ నేతల దాడిలో కారు అద్దాలు దెబ్బతిన్నాయని వివరించారు. విజయసాయి రెడ్డిపై దాడిని నిరోధించాల్సినది పోయి రెచ్చగొట్టారని ఆరోపించారు. రాజ్యసభ సభ్యుడిపై రాళ్లు, కర్రలు విసరడం ఉన్మాదం కాదు కానీ.. ప్రోత్సహించిన వారిని అరెస్ట్ చేయడం ఉన్మాదమా...!? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రశాంతత దెబ్బతీయవద్దని కోరుతున్నట్లు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం గ్రాఫ్ పెరగడాన్ని సహించలేకే తప్పుదారి పట్టిస్తున్నారని మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు.

## చంద్రబాబు.. ఎందుకింత ఆవేశం..!

- నిన్న జరిగింది కళా వెంకట్రావు అరెస్ట్ కాదు..
- కేవలం పోలీసులు నోటీసులు మాత్రమే ఇచ్చారు
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**తాడేపల్లి, జనవరి 21 (ప్రజాపాలన) :** డీజీపీపై ప్రతిపక్ష నేత చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు సరికాదని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సంతబొమ్మాళిలో నంది విగ్రహం తొలగించింది టీడీపీ నేతలేనని మండిపడ్డారు. చంద్రబాబు తీరు దబాయింపు ధోరణిలో ఉందని.. ఆయన మానసిక స్థితిపై ఏమనుకోవాలో అర్థం కావట్లేదన్నారు. చంద్రబాబు శాడిజం ఏంటో అర్థం కావటం లేదని.. 41 సీఆర్‌పీసీ నోటీసు గురించి ఆయనకు అవగాహన లేదా? అని ప్రశ్నించారు. "విగ్రహాలను ఎవరైనా రాజకీయ నాయకులు తీసుకెళ్తారా?. చంద్రబాబుకు ఎందుకు ఇంత ఆవేశం, ఫ్రస్టేషన్?. చిన్నపిల్లల మాటల కంటే అధ్వానంగా చంద్రబాబు మాటలున్నాయి.సీఎం జగన్‌ను టార్గెట్ చేయడమే చంద్రబాబు లక్ష్యం" అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. "నిన్న జరిగింది కళా వెంకట్రావు అరెస్ట్ కాదు. కేవలం పోలీసులు నోటీసులు మాత్రమే ఇచ్చారు. చంద్రబాబు అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. కళా వెంకట్రావు అరెస్ట్ జరగకపోయినా జరిగినట్లు ఎలా మాట్లాడతారు? చంద్రబాబు రాజకీయంగా పతనం అయ్యారు. కరోనాకు భయపడి చంద్రబాబు హైదరాబాద్ నుంచి జూమ్ మీటింగ్‌లు పెడతారు. స్థానిక ఎన్నికలు జరిపి ప్రజలను, ఉద్యోగులను బలి పశువులను చేయాలంటారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం. ఎస్ఈసీ రాసిన లేఖలో ఎన్నికలకు సంబంధం లేని అంశాలు ఉన్నాయని" సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## కోర్టు తీర్పుపై గౌరవం ఉంది..

### మంత్రులు కురసాల కన్నబాబు, పినిపే విశ్వరూప్




**విశాఖపట్నం, జనవరి 21 (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికలపై ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్వార్థ ప్రయోజనాలతో వెళ్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు దుయ్యబట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన పదవి ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నారని, కరోనా సమయంలో ప్రజల ప్రాణాలతో నిమ్మగడ్డ చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు అయినా గెలిచే స్థితి టీడీపీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. కోర్టు తీర్పుపై తమకు గౌరవం ఉందని మంత్రి కన్నబాబు తెలిపారు.

### ప్రజల ఆరోగ్యమే ముఖ్యం: విశ్వరూప్

**ప్రకాశం:** కోర్టులపై తమకు ఎప్పుడూ గౌరవం ఉందని.. ప్రభుత్వ వాదనను సింగిల్ జడ్జి సమర్థించారని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. తాము సుప్రీం కోర్టుకు వెళ్తామన్నారు. ఎన్నికలంటే తమకు భయం లేదని, ఎప్పుడైనా సిద్ధమేనన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం తమకు ముఖ్యమని వివరించారు. సచివాలయాలు ఏర్పాటుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలనం సృష్టించడంతో పాటు, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించారని విశ్వరూప్ అన్నారు.

### చంద్రబాబు మెప్పు కోసమే..: గుడివాడ అమర్‌నాథ్

**విశాఖ:** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మెప్పు కోసం నిమ్మగడ్డ రమేష్ కుమార్ పనిచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ధ్వజమెత్తారు. చంద్రబాబు చెప్పినట్లు నిమ్మగడ్డ నడుచుకుంటున్నారని మండిపడ్డారు. కోవిడ్ వ్యాక్సినేషన్ సమయంలో ఎన్నికలు వద్దని కోరామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం వైఎస్సార్‌సీపీదేనని అమర్‌నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

## యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

-గౌరవ అధ్యక్షుడు డి.విజయ్ కుమార్



**గోనెగండ్ల, ప్రజా పాలన న్యూస్ :** జనవరి 24న ఎమ్మిగనూరులో జరిగే యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షుడు డి.విజయ్ కుమార్ గోనెగండ్ల మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు యుటిఎఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని ఎమ్మార్సీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కాసయ్య,రాఘవేంద్ర, తాజుద్దీన్, బాబు, మద్దిలేటి మాట్లాడుతూ ఆదివారం జనవరి 24న ఎమ్మిగనూరులో గాంధీ నగరులో ఉన్న ఉప్పర(నగర) కమ్యూనిటీ హాల్ నందు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు జరుగును. ఈ సమావేశానికివిద్యావేత్తలు, యుటిఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులు మాజీ సీనియర్ నాయకులు ముఖ్య వక్తలుగా రానున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వాటి వెసులుబాటు గురించి చర్చించి తెలుసుకోవడాని ఇది ఒక సువర్ణ అవకాశం కావున దీనిని అందరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మండలంలోని ప్రతి పాఠశాలకు అందించి మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ నాయకులు చంద్రపాల్,ఉసేన్,నాగేశ్వరరావు, లక్ష్మన్న, లింగన్న, బాబు, తాజుద్దీన్, అక్బర్, రాముడు, రామచంద్ర, రామకృష్ణ, శివరాముడు, సలోమీ, లలిత, పద్మ మొదలగువారు పాల్గొన్నారు.

## దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో

# అనాథ, వృద్ధుల ఆశ్రమంలో వార్షికోత్సవ వేడుకలు

**రాజుపాలెం, ప్రజా పాలన :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమం పదకొండవ వార్షికోత్సవ వేడుకలు వీరమ్మ కాలనీలో ఆశ్రమం ఆవరణలో నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జి అనిల్ కిరణ్ హైదరాబాద్ పాల్గొని అనాధ ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలను అభినందించారు అనాధ అనగా విడవబడినవాడు ఆదరణకు నోచుకోలేని అని వారిని అనాధగా పిలవబడతారు వీరిని అక్కున చేర్చుకొని ఆశ్రమంలో ఆశ్రయం కల్పించిన గరికపాటి శంకర్రావునీ అభినందించారు. గత 11 సంవత్సరాల నుండి ఎన్నో అడ్డంకులు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు వచ్చినా నిర్విరాయంగా నడిపిస్తున్న ఇటువంటి సంస్థ చైర్మన్ ఎంతో అభినందనీయులు అని మనసున్న మనుషులు ఆశ్రమమునకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజుపాలెం మాజీ ఎంపీపీ



బాసు లింగారెడ్డి మాట్లాడుతూ అనాధ శరణాలయాలు ఈ విధంగా నడపడానికి ఆయన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని ఎంత మంది పిల్లలతో అనాధ శరణాలయం నడపటానికి సంస్థ చైర్మన్ కి ఉన్నటువంటి కృషి కసి ప్రేమ వారి మీద చూపిస్తున్న ఆదరణ ఎంతమంది పిల్లలు ఉండటానికి కారణం అని తెలుపారు, మండల వైఎస్సార్సీపీఅధ్యక్షులు ఏపూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశ్రమాలు పెరగకుండ చూడాలని దీని ద్వారా సమాజంలో ఉన్నటువంటి ప్రజలు తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆదరణ చూపిస్తే ఆశ్రమాలు పెరగవని తెలిపారు 11 సంవత్సరాల నుండి ఆయన కష్టం అంతా ఇంతా కాదు అని తెలిపారు గణపవరం మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డి ఈ ఆశ్రమం ప్రారంభం నుండి నా వంతు సహాయ సహకారాలు అందించడం జరిగింది అని ముందు ముందు నా వంతు సహకారం ఉంటుందని ఆయన తెలిపారు సమగ్ర శిక్ష అభియాన్ ఎల్ ఎస్ సి అంబటి ఇమ్మానుయేలు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి అంటే కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిపారు బడిబయట పిల్లలకు ప్రభుత్వం నుండి చదువుకొనుటకు వివిధ రకాల ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ ఈ ఆశ్రమం బిల్లింగ్ రేకుల షెడ్డు తో పిల్లలు వృద్ధులు ఇబ్బందుల్ని గమనించిన అని త్వరలోనే రేకులు తీసేసి స్లాబ్ వేస్తానని వేడుకల్లో హామీ ఇచ్చారు అంతేకాకుండా నా వంతు నిరంతరం ఆశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తాను అని ఆయన తెలిపారు. రాజుపాలెం మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆశ్రమంలో చదువుకునే విద్యార్థులు నైపుణ్యాన్ని ఈసారి వచ్చే వార్షికోత్సవంలో తెలియజేయాలి అని ఆయన సూచించారు. ఈ వేడుకల ఎన్సీసీ ఆఫీసర్ ఆదూరి ఇమ్మానుయేలు రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యను ఈ అనాధ పిల్లలకు అందించినట్లయితే భవిష్యత్తులో మంచి పౌరులుగా రాబోయే తరాల వారికి ఆదర్శంగా ఉంటారు అని సూచించారు. ఈ సందర్భంగా ఆశ్రమం, నివేదికను సంస్థ నివేదికను సంస్థ చైర్మన్ గరికపాటి శంకర్రావు తెలిపారు. ఈ ఆశ్రమానికి ప్రోత్సహిస్తున్న వారికి శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కల్చరల్ ప్రోగ్రాం అందరిని ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో దినమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రెటరీ గుంటూరు హనుమయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరాంజనేయులు, సంఘ సేవకులు ఆదూరి చిన్నబ్బాయి, దానయ్య, దాసు, కాకుమాను శ్రీనివాసరావు, అమర్నాథ్, గ్రామ పెద్దలు, గరికపాటి శంకర్రావు శ్రేయస్సులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పై ఏర్పడినా గుంతలు మాత్రం చిన్నవే కానీ జరిగే ప్రమాదాలు మాత్రం పెద్దవి



**రాజుపాలెం, ప్రజా పాలన :** గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామం సమీపంలో ఉన్న ఓవర్ బ్రిడ్జిపైకి వాహనాలు వెళ్ళు దారిలో పెద్దగుంత ఒకటి ఏర్పడింది. దాని వలనా బైక్ పై వెళ్తున్న వారు కొత్తగా నిర్మించినా బ్రిడ్జ్ రోడ్డు ఏ కాదా బాగావుంటుంది లే అన్ని ఆ యొక్క గుంతను చూసుకోకుండా స్పీడ్ గా వెళ్లడం ఆ తరువాత క్రింద పడుతునారు అన్ని గ్రహించి అనుపాలెం గ్రామం కి చెందినా లిమదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్‌లి చైర్మన్ వేముల ధనుంజయ గోపి తమ ఫౌండేషన్ వాలంటీర్స్ ని తీసుకొని వెళ్లి గురువారం రోజు ఆ గుంతను పుడిచారు. ఈ సందర్బంగా ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలో ఉన్న యూవకులు తమ గ్రామనికి దగ్గర ఉన్న ప్రమాదకరమైన గుంతలను పూడిచి ప్రమాదల నుండి ప్రయాణికులను కాపాడలాని అన్ని అన్నారు.

# కళావెంకట్రావు అక్రమ అరెస్టు దారుణం

**సత్తనపల్లి, ప్రజాపాలన :** కళా వెంకట్రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కోడెల ఆఫీసు నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కళా వెంకట్రావు అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడుగా మంచి పేరు ఉన్న వ్యక్తి, అలాంటి వ్యక్తిని అర్ధరాత్రి వేళల్లో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం చాలా దారుణం అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు తొలగించాలని డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన కళా వెంకట్రావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం అక్రమ అరెస్టును ఆపకపోతే వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు మక్కపాటి రామచంద్రరావు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి. ప్రభుత్వ ఏరియా ఆసు పత్రి మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు. పార్టీ నాయకులు రాయుడి శ్రీనివాసరావు. యర్రా వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, లగడపాటి గజనన, కొల్లి మల్లికార్జునరావు. పుట్టి హనుమంతరావు. పొతుగంటి నర్సింహ రావు, పున్నయ్య నాయక్, తోట శ్రీను, హనుమంతరావు,కోటి రెడ్డి,



షేక్ ముస్తాఫా. పుష్ప రాజ్ సోలా నంబి .షేక్ అబ్దుల్ నబీ. కల్లూరి చంద్ర శేఖర్. షేక్ మీరా హుస్సేన్. రాయుడి వెంకట్. రావెళ్ల మధు. పాతూరి కోటేశ్వరరావు. కామేపల్లి శ్రీనివాసరావు. కిట్టి పార్టీ రవీంద్రా రెడ్డి. అంబేద్కర్. యార్లగడ్డ పుల్లయ్య. పసుపులేటి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## కారంపూడి చేరుకున్న జగనన్న బియ్యం డెలివరీ వాహనాలు



**కారంపూడి, ప్రజాపాలన :** ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించాలన్న ఉద్దేశంతో జగనన్న ట్రక్కులు గురువారం కారంపూడి చేరుకున్నాయి. విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ వాహనాలను ప్రారంభించి మండలాలకు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి రేషన్ సరుకుల కోసం షాపులకు వెళ్లే పనిలేకుండా ఇంటివద్దకే రేషన్ బియ్యాన్ని అందించే అద్భుతమైన పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారు వాలంటీర్ల ద్వారా కార్డుదారులకు ఫిబ్రవరి ఒకటవ తేదీన వీటి ద్వారా లబ్ధిదారులకు అందిస్తారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన బియ్యం అందించడమే కాకుండా సన్నబియ్యం ని కూడా వచ్చే నెల నుండి ఇ కార్డుదారులకు అందించనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 9260 వాహనాలు ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు అందించారు. ఇదిలా ఉండగా సచివాలయానికి ఒకటి చొప్పున కారంపూడి మండలానికి 11 వాహనాలు రావాల్సి ఉండగా 10 వాహనాలు వచ్చాయని అధికారులు తెలిపారు.

## మహిళలకు ఉపాధి అవకాశాలు





**సత్తనపల్లి, ప్రజా పాలన :** సంయుక్త ఆధ్వర్యంలో గత రెండు విడతలుగా శిక్షణ పొందిన 55 మంది మహిళలకు ఈరోజు నుంచి చేతి సంచులు కుట్టటానికి ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ డెక్కన్, సైనిక పురి సికింద్రాబాద్ వారి సహకారంతో మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలకు రోటరీ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఉపాధి అవకాశాలను కల్పించిన నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ షేక్ అన్సారీకి కృతజ్ఞతలు తెలియజేశారు. షేక్ అన్సారీ గారు మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్రం కేంద్రం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ శ్రీ షేక్ సుభాని, ట్రెజరర్ బాలసుబ్రమణ్యం, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మాదంశెట్టి వేదాద్రి, బి.ఉదయ్ రాజ్, డీలర్ రవిచంద్ర, గొడుగుల సుబ్బారావు, నాగభూషణం, షరీఫ్,దేవా, మురళి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులకు ముందస్తు నోటీసులు చట్టవ్యతిరేక చర్య

**సత్తనపల్లి, ప్రజాపాలన :** సత్తెనపల్లి పట్టణ బీజేపీ నాయకులకు ముందస్తు నోటీసులు పట్టణ పోలీస్ వారు అందించటం,చట్టవ్యతిరేకమైన చర్య, రాజ్యాంగ విరుద్ధ చర్య , అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వారిని ఉపయోగించి ఉద్యమాన్ని ఆపలేరు. సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరరావు, సత్తెనపల్లి పట్టణంలో ,పట్టణ పోలీస్ వారు ఏడుగురు బీజేపీ నాయకులకు నోటీసులు అందించారు. దివ్వెల శ్రీనివాసరావు 2.నలబోతు



వెంకటేశ్వర్లు 3.ఛందోలు వెంకట మల్లికార్జునరావు 4.శ్రీమతి బొడాల సీతాదేవి 5.తాడువాయి సురేష్ 6.వంగర సుబ్బారావు 7.చలువాది హరికుమార్ లకు అందించారు. ఎందుకు అని పోలీస్ వారిని ప్రశ్నించగా డి.జి.పి.కార్యాలయం ముట్టడి అని చెప్పినారు. మాకు ఎలాంటి సమాచారం లేదు అని బీజేపీ నాయకులు చెప్పినప్పటికీ, వినకుండా నోటీసులు అందించారు. దీనిలో చందోలు వెంకట మల్లికార్జనరావు గారికి 69 సంవత్సరాలు,ఇలా అందరిని రాత్రి 11.30 నిముషాల సమయానికి ఫోన్ చేశారు. మా వ్యక్తిగత పనులకు మరియు వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతోందని, ఇది అందరి పట్ల ఇదే విధానం ఉండాలి కానీ అధికార పార్టీ వాళ్ళ కార్యక్రమాలకు ఏలాంటి అనుమతి ఉండదు అని,అయిన వాళ్ళ దగ్గర పోలీస్ చర్యలు ఉండవు అన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 22 జనవరి 2021

# అమరావతిలో సత్యమేవ జయతే

నిజాలు దాగుతాయా? జాతి సిగలో జాబిలమ్మలా అమరావతిని రాజధానిగా గత ప్రభుత్వం తీర్చిదిద్దితే నేటి ప్రభుత్వం కక్షగట్టి తప్పుడు ప్రచారాలు చేసింది. రాజధాని పేరుతో టీడీపీ నాయకులు లక్షకోట్ల అవినీతికి పాల్పడ్డారని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసి వేల కోట్లు దోచుకున్నారని పుస్తకాలు అచ్చువేసి మరీ తప్పుడు ప్రచారం చేశారు. రాజధానిలో ఇన్‌సైడర్ పేరుతో ప్రజలను మభ్య పెట్టే కుట్రలో ప్రభుత్వం విఫలమయ్యింది. రాజధాని భూముల్లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ లేదని రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు స్పష్టం చేసింది. »%The concept of offence of insider trading is not made applicable to purchase of any immovable properties like lands of private individuals when the same is only confine to purchase of security bonds under the SEBI Act the same cannot be purchase of land. The material produce before the court by the producers is in the form of paper publications completely belies the publication అని హైకోర్టు తీర్పు పేర్కొంది.

ముఖ్యమంత్రి జగన్ తన అధికారాన్ని ఉపయోగించి, ప్రతిపక్షనేత చంద్రబాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అనేకసార్లు రుజువయ్యింది. ప్రభుత్వ దుష్ప్రచారమంతా కేవలం కట్టుకథ లేనని హైకోర్టు తీర్పుతో తేలిపోయింది. కిలారి రాజేశ్ అనే వ్యక్తికి రాజధాని ప్రాంతంలో 40 సెంట్ల పొలముంటే, ప్రభుత్వం ఆయనపై అక్రమంగా కేసు పెట్టింది. ప్రభుత్వ తీరుకి నిరసనగా రాజేశ్ కోర్టుని ఆశ్రయించాడు. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులపై నిరాధార ఆరోపణలకు ముఖ్యమంత్రే బాధ్యుడని, ప్రభుత్వం చేసిన దుష్ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టం చేసింది. భూముల క్రయవిక్రయాల్లో తమకు నష్టం జరిగిందని, కొనుగోలుదారులు, అమ్మకందారులు ఎక్కడా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయలేదు. పాలకులకు అనుకూలుడు అయిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు, ఐపీసీ చట్టాల్లోకి రాదని హైకోర్టు కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికార పక్షం వారు ఏం సమాధానం చెబుతారు?

సంబంధంలేని వ్యక్తులతో రాజకీయ క్రీడ ఆడుతున్న ప్రభుత్వం అమరావతిని ఇన్‌సైడర్ ట్రేడింగ్ పేరుతో సర్వనాశనం చేసింది. విశాఖలో పాలకులు సాగిస్తున్న భూబాగోతాన్ని కప్పిపుచ్చుకోవడానికి, అక్కడి భూములను అమ్ముకోవడానికే ప్రభుత్వం అమరావతి లక్ష్యంగా దుష్ప్రచారానికి తెగబడింది. 2014 జూన్ 2 ప్రమాణస్వీకారం నుంచి సెప్టెంబర్ 4న అమరావతి పేరు రాజధానిగా ప్రకటించే వరకు నాలుగు నెలల్లో 128 ఎకరాలు మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగింది. వాటిలో కూడా వంద ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన 28 ఎకరాలు ఇతరులు కొనుగోలు చేశారు. వాస్తవం ఇదైతే మంత్రి బుగ్గన 4,070 ఎకరాలని శాసనసభ సాక్షిగా అబద్ధాలు చెప్పారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించమంటే జరిపించలేదు.

రాజధాని అమరావతిలో ఏదో జరిగిందనే భ్రమను ప్రజల్లో కలిగించి రాజకీయ లబ్ధి పొందేందుకు అధికారపక్షం ఆరాటపడింది. అందుకే అసెంబ్లీ సాక్షిగా తప్పుడు ప్రకటనలకు సైతం వెనుకాడబోవటమే కాకుండా కమిటీల పేరుతో తప్పుడు నివేదికలు ఇప్పించుకున్నారు. అమరావతిలో భూ అక్రమాలపై సీబీఐ లేదా సీఐడీతో విచారణ జరిపించాలని 2020 డిసెంబర్ 27న మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అదే రోజు అమరావతిలో చంద్రబాబు ప్రభుత్వం 4,069.94 ఎకరాలను బినామీ పేరుతో కొనుగోలు చేసిందని మంత్రివర్గ ఉపసంఘం ఏవిధంగా నిర్ధారణ చేసింది. అంటే మంత్రివర్గానికి ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటే ఏమిటో కూడా తెలియలేదనుకోవాలా లేదా కుట్రలో భాగంగా చేశారనుకోవాలా? చంద్రబాబు, లోకేష్, ప్రత్తిపాటి, వేమూరి రవికుమార్, పరిటాల సునీత, సుధాకర్ యాదవ్, యనమల, పయ్యావుల, కంభంపాటి, నారాయణ, జీవీఎస్ ఆంజనేయులు అమరావతిలో బినామీల పేరుతో భూములను దోచేశారని నివేదిక విడుదల చేసింది. మరో అడుగు ముందుకు వేసి 2020 జనవరి 22న ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సమగ్ర విచారణకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సమగ్ర విచారణలో భాగంగా ప్రత్తిపాటి, నారాయణలపై 2020 జనవరి 23న సీఐడి కేసులు పెట్టింది. రాజధాని అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు కోసం డాక్టర్ కొల్లి రఘురామ రెడ్డి నేతృత్వంలో బాబూజీ, వెంకట అప్పలనాయుడు, శ్రీనివాసరెడ్డి, జయరామరాజు, విజయభాస్కర్, గిరిధర్, కెన్నడి, శ్రీనివాసన్, రాజశేఖర్ రెడ్డి సభ్యులుగా 2020 ఫిబ్రవరి 21న కొత్తరకం నాటకానికి తెరలేపింది. మరో అడుగు ముందుకు వేసి అమరావతిలో అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు పార్లమెంటులో సీబీఐ విచారణకు పట్టుబట్టాలని గత సెప్టెంబర్ 14న వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ఒక దొరను దొంగగా చూపించే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం చేసిన విన్యాసాలు హైకోర్టు తీర్పుతో పటాపంచలయ్యాయి. రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని, అందుకు సాక్ష్యాధారాలు మా వద్ద ఉన్నాయన్న పెద్ద మనుషులు నేడు ఎందుకు మొహం చాటేస్తున్నారు?

చంద్రబాబు పేరు చిరస్థాయిగా చరిత్ర పుటల్లో నిలిచిపోతుందనే దుగ్ధతో ఇన్‌సైడర్ ట్రేడింగ్ పేరుతో అమరావతిని నిలిపివేశారనే భావం ప్రజల్లో బలంగా ఉంది. గతంలో సైబరాబాద్ రూపకర్తగా అభివృద్ధికి చిరునామాగా ఉన్న చంద్రబాబు మీద నమ్మకంతో 29 గ్రామాల్లో 28,538 మంది రైతుల నుంచి భూసమీకరణ పద్ధతిలో రికార్డు స్థాయిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా విలువైన 34 వేల ఎకరాలను సమీకరించారు. ఇందుకు జగన్ అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపారు. ఆయనకు అమరావతి ప్రాంతం రాజధానిగా ఇష్టం లేకపోతే ఆనాడే ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించి ఉంటే రాజధాని రైతులు ఆయన భావనను అర్థం చేసుకునే వారు. అలా కాకుండా నాడు సమర్థించి నేడు వ్యతిరేకించడం ఏమిటి?

ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని పదే పదే రాజధానిపై బురద చల్లి రాజధానిని తరలించుకోవాలని అనేక కుట్రలు చేశారు. ఒకే కులానికి చెందిదన్నారు, ముంపు వస్తుందన్నారు, వ్యయంతో కూడుకుందన్నారు, శ్మశానంతో పోల్చారు, నిర్మాణాలకు పనికిరాదన్నారు, ఐఐటీ నివేదికలను ఫోర్జరీలు చేశారు. అయితే ఒక్క ఆరోపణకు ఆధారాలను కూడా ప్రజల ముందు ఉంచలేకపోయారు. రాజధాని ప్రాంతంలో జరిగిన భూమి కొనుగోలు అత్యంత పారదర్శకంగా జరిగింది. విజయవాడ %--% గుంటూరు మధ్య రాజధాని రాబోతుంది. 2014 జూన్ 8 నుంచి అనేక దినపత్రికల్లో వార్తలు వస్తూనే ఉన్నాయి. 2014 జూలై 2న టైమ్స్ ఆఫ్ ఇండియాలో రాశారు. ఆఖరికి జగన్ పత్రిక సాక్షిలో 2014 జూలై 23న కొత్త రాజధానికి సరైన ప్రాంతం గుంటూరు విజయవాడ మధ్యలోనే అని ప్రచురించారు. మరి దాపరికం ఎక్కడుంది? నేడు హైకోర్టు అదే చెప్పింది. భూమి కొనుగోళ్లకు ఇన్‌సైడర్ ట్రేడింగ్ వర్తించదని హైకోర్టు తీర్పు స్పష్టం చేసింది.

జగన్ కక్షపూరిత విధానానికి 400 రోజుల నుంచి రాజధాని రైతులు ఉద్యమిస్తున్నారు. అమరావతి ఆక్రందన జగన్‌కు వినపడటం లేదా? మహిళల ఆక్రందనలు, రైతుల కన్నీళ్లతో అమరావతి తడిచి ముద్దవుతోంది. రాష్ట్ర భవిష్యత్ కోసం భూమి ఇచ్చిన రైతు నేడు గుండె కోతకు గురవుతున్నాడు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్న రైతులపై ఉక్కు పాదం మోపుతూ వారి హక్కులను కాలరాస్తున్నారు. 16 సార్లు రాజధానిపై ప్రభుత్వానికి హైకోర్టు చీవాట్లు పెట్టినా అధికారగణంలో మార్పు రావడం లేదు. జగన్ రెడ్డి పెట్టిన క్షోభకు గురై 110 మంది రైతులు తనువు చాలించారు. ఉద్యమాన్ని అణగదొక్కాలని 2661 మంది రైతులు, కూలీలపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఏడుగురు దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి 18 రోజులు జైల్లో ఉంచారు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెడతారా అని కోర్టు చివాట్లు పెట్టినా మళ్లీ 21 మందిపై అట్రాసిటీ కేసులు పెట్టారు. పొలం పనులు చేసుకుంటున్న రైతుల వద్ద పొలం చుట్టూ పోలీసులను కాపలా పెడుతున్నారు. ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే అన్నట్లుగా ధర్మాన్ని రక్షించడానికి ఆ భగవంతుడు ఏదో ఏదో ఒక రూపంలో వస్తాడని అన్ని మత గ్రంథాలు బోధిస్తున్నాయి. అయితే నేటి పరిస్థితుల్లో ప్రజలే ధర్మాన్ని కాపాడాల్సి ఉంటుంది.

---

రాజ్యాధికార అజెండాకై మన దళిత కవిసింహం విసిరిన బాణం

# "కొప్పోలు ఒంటి నిట్టూరి గుడిసె"

రాజ్యాంగమే నా రక్షణ కవచం, అంబేద్కరుడే నా ఇంటి దీపం అని ఎలుగెత్తి చాటుతున్న మన దళిత కవి దిగ్గజం కొప్పోలు మోహనరావు "పట్టించు కుంటేనే కదా పట్టు చిక్కేది, పోరు చేస్తేనే కదా అనుకున్నది సాధించేది" అన్న జీవనసూత్రన్ని మదిలో నింపుకొని రాజ్యాంగమే నా రక్షణ కవచం,అంబేద్కరుడే నా ఇంటి దీపం అని ఎలుగెత్తి చాటుతున్న మన దళిత కవి దిగ్గజం కొప్పోలు మోహనరావు తన 65వ ఏట తెచ్చిన కవితా సంపుటే " కొప్పోలు ఒంటి నిట్టూరి గుడిసె " . గత రెండు దశాబ్దాలుగా ఆయన లిఖిస్తున్న, సమాజాన్ని ప్రశ్నిస్తున్న కవితలు కాల్పనిక సాహిత్యమూ కాదు , కాలక్షేప బతాని సాహిత్యం అసలే కాదు.మరి ఇంత కాలం ఆయన ఏం చేస్తున్నారు అన్న మీమాంస ఆయనంటే తెలియని వారికి రావొచ్చు. ఆయన ఊహా జనితమైన రచనలు కాకుండా జీవితం గురించి రాస్తున్నారు, ఉద్యమం గురించి రాస్తున్నారు,జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాల గురించి రాస్తున్నారు,భారతీయ సమాజంలో ఒక కవి తప్ప కుండా పట్టించుకోవాల్సిన కుల సమస్యల గురించి రాస్తున్నారు,ఎదిగి వచ్చిన పల్లె భవితవ్యం గురించి రాస్తున్నారు,దళిత జీవితంలో తగిలిన గాయాలను తడిమి చూసుకుంటున్నారు.కారంచేడు కిరాతకాన్ని గుర్తు చేసుకుంటూ అప్పటి గాయాలు ఇప్పటికీ సలుపుతూనే ఉంటాయి అంటారాయన,చరిత్రలో దళితులు కార్చిన కన్నీరుని ,దుఃఖాన్ని మర్చిపోలేని వ్యక్తిత్వం, దళిత సమస్యలపై పోరాటంలో,దళితులను సంఘటితం చేయడంలో నిబద్ధత గల కవి మన కొప్పోలు మోహనరావు.కారంచేడులో మృతవీరులు చిందించిన రక్తమే కదా ఇవ్వాళ దళిత కవుల కలాలలో సిరాగా సెలేస్తున్నది అంటారాయన.కొప్పోలు మోహనరావు చెప్పినట్లు "" గుట్టం ఎక్కాడని, గుడి మెట్లు తొక్కాడని,మామిడికాయలు దొంగిలించాడని,మతం మారి సిలువ మెడలో వేసుకున్నాడని,గొడ్డు మాంసం తిన్నాడని ఇలా పెద్ద కారణాలు లేకుండానే దళితులపై దాడులు జరుగుతున్నాయి అంటారు మన కవి. ""ఒక పక్క శ్రీను,ఒక జార్జిఫ్లాయిడ్ లాంటి వారిపై ఈ భూమి మీద ఎక్కడో ఒక చోట రెండు మామిడి కాయల కోసం ,నాలుగు సిగరెట్ పీకల కోసం, ఆమాటకొస్తే పిడికెడు బియ్యం కోసం బలిపశువులు అవుతున్నది ఒక్క దళితులే అన్నది నిర్మొహమాటంగా విస్పష్టం''''. ఐతే కారంచేడు నుండే తిరుగుబాటు మొదలయ్యింది, ఉద్యమం ప్రారంభమయ్యింది,నీలిరంగు జెండాల రెపరెపలు మొదలయ్యాయి.ఎంతో మంది దళిత కవుల కలాలు గర్జించడం మొదలుపెట్టాయి, ఉద్యమం స్పష్టమైన దళిత రూపం తీసుకుంది.ఆ పరంపరలో వచ్చిన వేగుచుక్క మన కొప్పోలు,దళిత సమస్యలపై పోరాడే,దళితులపై ఆధిపత్యాన్ని ధిక్కరించే ఈ కవికి ఆత్మవిమర్శ కూడా ఉండడం హర్షణీయం. ఆత్మవిమర్శ ఉంది కనుకనే "" అందివచ్చిన అరకొర అవకాశాల్ని అణగారినవారికి అందకుండా అందలాల్లో ఉండి కూడా తమకే చెందాలని అనుకునే దళితబూర్జువాలం అంటారాయన.అంతే కాదు వాడల్లో మట్టి,పచ్చి పేడ వాసనల్ని మర్చిపోయి చీకటి బారుల్లో మందు, సిగరెట్ పొగ కలగలసిన మత్తులో మునిగితేలుతున్నాం అని ఒప్పుకోవడం ఆయన నిజాయితీ కి నిదర్శనం.''' నిజానికి ఈ అంతరంగ పరామర్శ ప్రతీ దళితుడికి,దళిత కవులకు ఉండి తీరాల్సిందే,మన కొప్పోలు కి ఈ లోచూపు ఉంది కనుకనే దళితుల్లో దళితులుగా ఇంకా మిగిలిపోయిన వారి గురించి,దళితేతర కులాల్లోని స్త్రీ లకంటే దళిత స్త్రీ మరింత దుఃఖాన్ని చవిచూడాల్సి వస్తుందని ముందే గుర్తించ గలిగారు. "" పొద్దస్తమానం వంచిన నడుం ఎత్తకుండా నాట్లు వేసి వచ్చిన ఆ ఇల్లాలు ఇంట్లో అన్నం వండుతూనే బిడ్డకు పాలిస్తుంది అంటూ తీగకు చుట్టిన ముళ్ల తో పోల్చడంలో, అమ్మతనాన్ని చేతగానితనంగా అపార్థం చేసుకున్న నా అఘ్యణాన్ని మన్నించు అని భార్యను వేడుకునే కొప్పోలు లాంటి కవులు చాలా అరుదు. ప్రపంచం మొత్తం ఒక కుగ్రామం అయిపోయి పల్లెతనం కోల్పోయి దుఃఖితులైన కవులల్లో మన కొప్పోలు కూడా ఒకరు, ఇప్పుడు మన పల్లెమొత్తం అణువణువు ఎన్ కౌంటర్ జరిగినఅడవిలా విషాదగీతం ఆలపిస్తున్నట్లుగా ఉందంటూ అద్భుతంగా వర్ణించగల్గడంలో ఆయన కు ఆయనే సరిసాటి .రాజ్యాధికారం కోసమే నా ఈ పయనం అంటూ సాగిపోతున్న మన కొప్పోలు గారి వెంట అడుగులో అడుగు వేసుకుంటూ నీలిజెండా ఎగిరిద్దామా.....

---

# స్నేహతత్వమే భారత దౌత్యసూత్రం

కొవిడ్ నేపథ్యంలో చాలా ముఖ్యమైన విషయాలు అనేక దేశాల్లో మరుగున పడ్డాయి. ఇంతకు మునుపు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా భారతదేశంలో విదేశాంగ వ్యవహారాలు ప్రాముఖ్యాన్ని కోల్పోలేదన్నది నిర్వివాదాంశం. ఇప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం విదేశాంగ సమస్యల మీద సరియైన దృక్పథంతోనే వ్యవహరిస్తున్నదని చాలా మంది నిపుణులు అభిప్రాయపడుతూ ఉన్నారు. కానీ చైనా, పాకిస్థాన్ సంబంధాలు మరింత బలపడ్డాయని, అవి మన దేశానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని నిన్న గాక మొన్న మన సైనికాధికారులు చెప్పడం పరిగణనలోకి తీసుకోవాల్సిన అత్యంత ముఖ్యమైన అంశంగా భావించక తప్పదు. అమెరికాలో జరిగిన ఎన్నికలు ప్రపంచ రాజకీయ చిత్రపటాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. యూరప్ దేశాలు అమెరికాలోని రాజకీయ అస్థిరతను గమనించి చైనాకు దగ్గరవుతున్న సూచనలు బహిర్గతమవుతున్నాయి. పెట్టుబడుల విషయంలో కొన్ని ఆర్థిక ఒడంబడికలకు సైతం సిద్ధపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చైనా అంతర్జాతీయంగా దూరంగా పెట్టబడిన దేశం కానే కాదు. 'ఐరన్ వాల్' దానంతట అదే విచ్ఛిన్నమవుతున్నది. ఆర్థికంగా బలపడిన దేశాలు రెండు చేతులా చైనాను కావిలించుకొనే ప్రయత్నంలో ఉండడం ఈ నూతన సంవత్సరం మొదట్లో కనిపిస్తున్న గణనీయమైన మార్పు అని చెప్పక తప్పదు. లడక్ తూర్పు భాగాన జరిగిన సంఘటనల వల్ల మన దేశం చైనాతో ఇబ్బందుల ఇరకాటంలో పడిన మాట వాస్తవం. నేపాల్ లాంటి దేశం కూడా నిన్న మొన్నటి వరకు దౌత్యపరంగా మనతో అంటీముట్టనట్టుగా వ్యవహరించడం చికాకు కలిగించే అంశమే. అయితే ఆ దేశం కొవిడ్ వ్యాక్సిన్ సరఫరా విషయంలో మనతో స్నేహసంబంధాలను మెరుగుపరచుకొనే దిశలో కదిలిరావటం శుభపరిణామంగా భావించాలి. కొన్ని సందర్భాల్లో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో, బలమైన దేశంగా నైతిక విలువలకు ట్రేడ్‌మార్క్‌గా వెలిగిపోయింది. సమదూరం పాటిస్తూ, బలహీన స్థాయిలో ఉన్న దేశాలకు ఆసరాగా నిలిచే ఆదర్శ దేశంగా పేరు తెచ్చుకుంది. ఇప్పుడు ఆ పరిస్థితి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. దానిని స్వయంకృతాపరాధమని భావించటం సమంజసం కాదు. అంతర్జాతీయంగా అనేక మార్పుల వల్ల ఆ పరిస్థితి సంభవించి ఉండవచ్చు.

అలీన దేశంగా ఉన్నప్పుడు కూటమి కట్టిన దేశాలు కూడా మనకు దగ్గర కావడానికి ప్రయత్నించాయన్నది ఒకనాటి మాట. చైనా మన భూభాగాన్ని కొంతమేర ఆక్రమించుకుని కయ్యానికి కాలుదువ్వినప్పుడు అమెరికా ఒక్కటే కాదు, కమ్యూనిస్టు దేశమైన రష్యా సైతం గుట్టుగా సహాయమందించడానికి సిద్ధపడడం దౌత్యపరమైన విజయంగానే చెప్పుకోవచ్చు. పాకిస్థాన్‌తో మన సంబంధాలు దెబ్బతిన్నప్పుడు ఇస్లాం దేశాలు జాగ్రత్తగా వ్యవహరిస్తూ సమదూరం పాటించడానికి, మనకు దూరం కాకుండా ఉండడానికే ప్రయత్నించాయి. అభివృద్ధిపరంగా మన దేశం సాధించిన విజయాలు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో బలపడిన తీరు, రాజకీయ స్థిరత్వం అప్పుడు మనకు కలిసివచ్చాయి.

ప్రస్తుతం మన దేశానికి సార్క్ కూటమి దేశాలతోను, అలీన వ్యవస్థలోని దేశాలతోను దూరం ఏర్పడింది. అది కావాలని చేసుకున్నది కాదు కానీ, పరిస్థితులు అలా పరిణమించాయని, ముఖ్యంగా దౌత్య విషయాల్లో అమెరికా వైపు మొగ్గు చూపుతున్నామనే అభిప్రాయాన్ని ప్రపంచదేశాల్లో కలిగేటట్లుగా మనదేశం వ్యవహరించిందని నిపుణుల ఆలోచన. అంతేకాదు అనేక అంతర్జాతీయ వ్యవస్థలు, ముఖ్యంగా ఆర్ఐసి (రష్యా, ఇండియా, చైనా) ఆర్‌సిఇపి (రీజనల్ కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్) కూడా మనదేశంతో సఖ్యత పాటిస్తున్న దాఖలాలు కనపడడం లేదు.

ఆసియా దేశాలు చాలాకాలం భారతదేశానికి వెన్నుదన్నులు సమకూర్చాయి. కానీ మన అతి నమ్మకం దౌత్య నిపుణుల వైఫల్యం వల్ల నేపాల్, శ్రీలంక, ఇరాన్, బంగ్లాదేశ్ వంటి చిరకాల మిత్రదేశాలు కూడా ఇప్పుడు దూరమవుతాయా అన్న భయం కలుగుతున్నది. చైనా కొవిడ్ సమస్యను అధిగమించి, భారతదేశం కంటే ఆర్థికంగా బలమైన దేశంగా ప్రకటించుకుంటోంది. మరోవైపు అనేకసార్లు 'వాస్తవాధీన రేఖ' నిబంధనలను అతిక్రమిస్తూ సైనికపరంగా కూడా బలంగా ఉన్నాననే సంకేతాలు దృఢంగా ఇస్తున్న ఈ తరుణంలో అమెరికా బలహీనపడటంతో మనకు నమ్మకస్తుడైన స్నేహితుడు లేకుండా పోయాడా అనే భయం కలుగుతున్నది. నిజానికి చాలా దేశాలు భయం వల్లో, ఆర్థిక వెసులుబాటు కోసమో చైనా వైపు మొగ్గు చూపుతున్నాయి.

అమెరికా బలహీనం కావడం, రష్యా బలపడకపోవడం, పాకి స్థాన్ చైనాకు మరింత దగ్గరకావడం, ఆసి యాలోని దేశాలు తటస్థ వైఖరి అవలం బించడం, పొరుగుదేశాలు ఇంతకు మును పులా స్నేహభావంతో ఉండకపోవడం, మనదేశాన్ని దౌత్యపరంగా, విదేశీ వ్యవహారాల్లో బలహీనంగా చిత్రీకరిస్తున్న కారణాలుగా కనపడుతున్నాయి.

ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదు. మనదేశం ఇంకా బలంగా నిలబడి ఉండటానికి కారణం ప్రజాస్వామ్యం దృఢంగా వేళ్లూనుకుని ఉండడం వల్లనే. ఆ పునాదులను బలహీనపరచుకోకూడదు. దురదృష్టవశాత్తు రాజకీయపార్టీలు అంతర్గత కుమ్ములాటల మీదనే దృష్టిపెట్టి, తమను అనైతికంగానైనా సరే బలపరచుకోవడానికే అన్ని శక్తులూ ధారపోస్తున్నాయి. ఒక ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడిని అంతర్జాతీయ సమావేశంలో నాయకత్వం వహించడానికి పంపిన ఘనత మనదేశానిది. రాజకీయంగా సరిహద్దులు అంతర్గతమే. దేశం బయట అందరూ ఒకటే. ప్రస్తుతం ఆ సంకేతం పంపడం చాలా అవసరం. కుల, మత భేదాలను పెట్రేగిపోనివ్వకూడదు.

నాయకులు స్టేట్స్‌మెన్‌గా ఎదగాలి. ప్రజల బాగోగుల కోసం ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలను భాగస్వాములుగా చేయడం మరచిపోయాయి. ఎన్నికల వరకే వారి పాత్రను పరిమితం చేశాయి. నిజానికి ఎన్నికల వరకే నాయకులు పరిమితం కావాలి. సుపరిపాలన అనేది చర్చల ద్వారా, అభిప్రాయాలను సామరస్య ధోరణిలో గౌరవించుకోవడం ద్వారా, మూలస్తంభాలైన, లెజిస్లేచర్, జ్యుడిషియరీ, ఎగ్జిక్యూటివ్‌ను మరింతగా బలపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. అప్పుడే రచ్చ గెలవడం సులువవుతుంది. అన్ని దేశాలు మనకు సమానమే. స్నేహాన్ని ఆయుధంగా మలచుకునే ప్రణాళికలు, రాజనీతిజ్ఞులు, దౌత్యవేత్తలు ఇప్పుడు మనకు ఎంతగానో అవసరం. పాత పద్ధతులు కొన్నిటిని స్వాగతించడంలో తప్పులేదు. మొదట ప్రాంతాలవారీగా స్నేహతత్వాన్ని అలవరచుకుందాం. తర్వాత దేశాలవారీగా స్నేహితులను దగ్గరకు తీసుకుందాం. శాశ్వతశత్రువులు ఎప్పుడూ ఉండరు. చిరకాలం నిలిచేది నిజాయితీతో నిండిన మిత్రత్వమే!

## నకరికల్లు మండలానికి 16 బియ్యం సరఫరా వాహనాలు



**నకరికల్లు. ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లు లో ఇంటి వద్దకే రేషన్ బియ్యం పథకంలో భాగంగా నకరికల్లు మండలం మొత్తానికి16 బియ్యం సరఫరా చేసే వాహనాలను (మొబైల్ వాహనాలను) నకరికల్లు మండలం తాసిల్దారు కేటాయించడం జరిగింది వీటి యొక్క ప్రధాన ఉద్దేశం గంటల తరబడి రేషన్ షాప్ ల వద్ద పని లేకుండా కూలీలు పేదవారు పనులు మానుకొని రేషన్ కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు పేదల గడప వద్దకే రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేయనున్నారు ఈ సందర్భంగా వాహన లబ్ధిదారులు మాట్లాడుతూ మాలాంటి నిరుద్యోగ యువతకు ఈ వాహనాలు కల్పించడం ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానము అని దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## ఢిల్లీ రైతులకు మద్దతుగా ఐదోవ రోజు దీక్ష



**దాచేపల్లి, ప్రజాపాలన :** కేంద్ర ప్రభుత్వం రైతాంగంపై తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతులకు మద్దతుగా సిపిఐ రైతుసంఘాలు చేపట్టిన వారం రోజుల రీలే దీక్షలు గురువారానికి ఐదోవ రోజు కోనసాగుతోంది. దీక్ష శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా కార్యదర్శి పల్లపు కోటేశ్వరరావు కండువాలు వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కోమ్ము కాస్తు బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తమకు ఓట్లు వేసి గెలిపించిన దేశ ప్రజలను,రైతులను నిట్టానిలువున అంబానీ, అధానిలకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, సహాయ కార్యదర్శి కోమెరా వెంకట్రావు,సిపిఐ మండల కార్యదర్శి మూరికిపూడి సర్వయ్య,ఎఐటియుసి ఏరియా అధ్యక్షులు వేముల వెంకటరెడ్డి,రైతుసంఘం సీనియర్ నాయకులు కోలా నవజ్యోతి,తెలనాకుల సత్యనారాయణ,సయ్యద్ సైదా, షేక్ నాగులుమీరా, చలమల్ల వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లెనిన్ 97వ వర్ధంతి



**దాచేపల్లి, ప్రజాపాలన :** సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలుచేయడం ఎలాగో కార్మిక వర్గానికి బోధించాడు కామ్రేడ్ లెనిన్. అందుకే మార్క్స్- ఏంగెల్స్ తరువాత మార్క్సిస్టు మహోమహోపాధ్యాయునిగా చరిత్రలో ఆయన చిరస్థాయి స్థానం సంపాదించుకున్నాడాని సిపిఐ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. గురువారం నారాయణపురం సిపిఐ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ లెనిన్ 97వ వర్ధంతి సంద ర్భంగా లెనిన్ చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళ్ళుంచారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతాన్ని మరో మెట్టు పైకి తీసుకుపోయి దాన్ని ఒక కళగా మర్చిన ఘనత లెనిన్ దన్నారు. అందుకే లెనిన్ తరువాత మార్క్స్-ఏంగెల్స్ సిద్ధాంతం మార్క్సిజంగా కాక మార్క్సిజం-లెనినిజంగా మారింది. మాసిద్ధాంతం పిడివాదం కాదు,అది ఆచరణకు కరదీపిక అన్నారు. మార్క్స్-ఎంగెల్స్. సిద్ధాంతానికీ,ఆచరణకూ మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని ఆచరణలో చూపిం చడం ద్వారా అక్టోబర్ విప్లవం సాధించిన లెనిన్. మార్క్సిజం సిద్ధాంతంగా ఉంటే అది ఒక శాస్త్రంగా (సైన్సుగా) మిగిలిపోతుంది. కానీ అది ఆచరణకు మార్గదర్శిగా మారినప్పుడు ఒక కళగా మారుతుంది. సైన్సు ఉనికిలో ఉన్నదాన్ని గురించి చెబుతుందన్నారు. కళ ఎలా పనిచేయాలో చెబుతుంది. మార్క్సిజాన్ని గొప్ప కళగా మార్చడమే లెనిన్ మానవాళికి చేసిన మహోపకారమని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి కోమెరా వెంకట్రావు,మండల కార్యదర్శి మూరికిపూడి సర్వయ్య,ఎఐటియుసి ఏరియా అద్యక్షులు వేముల వెంకటరెడ్డి,తమ్మిశెట్టి శ్రీరాములు,సయ్యద్ సైదా,తదితరులు పాల్గొన్నారు.

## జైలు భరో చేపడతాం: గోరంట్ల

**తూర్పుగోదావరి, జనవరి 21 (ప్రజాపాలన) :** టీడీపీ నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయటం చేతకాని పోలీసులు అర్ధరాత్రి పూట అన్యాయంగా టీడీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ నియంతలా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి జైలు భరో చేపడతామని గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు.

# కొండవీడు అభివృద్ధికి రూ.13.35 కోట్లు





- కోట పునర్వైభవానికి సీఎం జగన్ చేయూత
- అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- రానున్న రెండేళ్లలో అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా కొండవీడు
- నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడంపై సీఎంకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే విడదల రజిని

**చిలకలూరిపేట. ప్రజాపాలన :** కొండవీడు కోట అభివృద్ధికి రూ. 13.35 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం తాజాగా జీవో విడుదల చేసిందని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విడదల రజిని మాట్లాడుతూ కొండవీడు అభివృద్ధికి సంబంధించి ఐదేళ్ల ప్రణాళికను, ప్రాజెక్టు పూర్తి నివేదికను, అందు కయ్యే ఖర్చుల వివరాలను తాను గత ఏడాది అక్టోబర్ 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. కొండవీడు అభివృద్ధిని కోరుతూ అదే రోజు సీఎం కి విజ్ఞాపన పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. ప్రభుత్వం వెనువెంటనే స్పందించిందని తెలిపారు. ఐదేళ్ల ప్రణాళికకు సంబంధించి రూ.13.35 కోట్లు విడుదల చేస్తూ ఈ నెల 18వ తేదీన జీవో విడుదలైందని చెప్పారు. 2020-21 సంవత్సరానికి గాను రూ.7.79 కోట్లు, 2021-22కు గాను రూ.1.26 కోట్లు, 2022-23కు గాను 1.28 కోట్లు, 2023-24కుగాను రూ.1.48 కోట్లు, 2024-25కుగాను రూ.15.2 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ నిధులతో కొండవీడును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

### శరవేగంగా పనులు

కొండవీడులో ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే విడదల రజిని వివరించారు. రూ.5 లక్షల ఖర్చుతో ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఇటీవలే చెక్ పోస్టును ఏర్పాటుచేశామన్నారు. కొండపైన చిన్నపిల్లల పార్కు, పార్కింగ్ ఏరియా, మూడు వ్యూ పాయింట్లు, నరసింహస్వామి ఆలయం, 3 గరుబులు తదితరాల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. మరో మూడు నెలల్లో ఆయా పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. రెండు నెలల్లోనే కొండవీడు రూ పురేఖలు పూర్తిగా మారిపోతాయని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం విడు దల చేసిన నిధుల తో మొత్తం 53 రకాల అభివృద్ధి పనులు చేపట్ట బోతున్నామన్నారు. అతిథులకు సౌకర్యంగా ఉండేలా అన్ని చోట్లా సైన్ బోర్డులు ఏర్పాటుచేస్తామని తెలిపారు. కొండపై మొత్తం మూడు వ్యూ పాయింట్లు, పార్కింగ్ ఏరియా లో, మెట్ల మార్గంలో రెండు షెల్టర్లు నిర్మిస్తాయని చెప్పారు. ఆయా చోట్ల చెయిన్ లింక్ ఫెన్సింగ్ కూడా వేస్తామని తెలిపారు. పర్యాటకులు సేద తీరేందుకు వీలుగా మూడు విశ్రాంతి గదులను నిర్మిస్తున్నామన్నారు. పాత అతిథి గృహాన్ని పర్యావ రణ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీని కోసం రూ.50 లక్షలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. టాయిలెట్లు అందుబాటు లోకి తెస్తామన్నారు. కొండపై ఉన్న పుట్టాలమ్మ చెరువు వద్ద వాచ్ టవర్ నిర్మిస్తామని చెప్పారు. పుట్టాలమ్మ, వెదుళ్ల, ముత్యాలమ్మ చెరువులు మొత్తం చుట్టూతా రాళ్లతో నిర్మా ణాలు చేపడతామని తెలిపారు. ఇం దు కోసం రూ.24 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. కొండవీడు కోట ప్రాంతంలోని అన్ని మార్గాల్లో కూర్చునేందుకు వీలుగా వినూత్నమైన బెంచీల ఏర్పాటు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. కొండపై ఆర్వో ప్లాంటు, సోలార్ లైటింగ్, మొక్కల పెంపకం, అత్యంత సుందరంగా పార్కులు, చిన్నపిల్లల ఆటస్థలం, రాక్ క్లైంబింగ్, రోప్ కోర్సు, జిప్ లైన్, వెదుళ్ల చెరువులో బోటింగ్, 3డీ మోడల్ బొమ్మలు, బ్యాటరీతో నడిచే వాహనాలు తదితరాలను కొండపై ఏర్పాటు చేస్తున్నామని, కొండవీడు రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని వివరించారు. కొండవీడు గత వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే వేలాదిగా పర్యాటకులు రోజూ కొండవీడుకు తరలివస్తున్నారని, వీరి సంఖ్య మరింతగా పెరగుతుందని చెప్పారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా కొండవీడు రూపుదిద్దుకుంటోందని వెల్లడించారు. కొండవీడు కోట అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన

*-ఆర్. కె. దుర్గ పద్మజ, రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ*





**గుంటూరు. ప్రజాపాలన :** ముప్పయి రెండవ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో ఆడియో తో కూడిన ప్రచార రథం నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో ప్రజల అవగాహన కోసం ను వివిధ ప్రాంతాల్లో ఈరోజు కూడా త్రిప్పటం జరిగింది. ముఖ్యంగా వాహనాలు రద్దీ ప్రాంతాల్లో మసీదు సెంటర్, ట్రక్ డ్రైవర్ల సెంటర్. వైఎస్సార్ సెంటర్, మూడు బావుల సెంటర్ , సత్తెనపల్లి రోడ్డు,తదితర ప్రాంతాల్లో గంట సేపు ఆడియో ద్వారా హెల్మెట్ గురించి,సీట్ బెల్ట్ గురించి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని జాతీయ రహదారి పై లైను డిసిప్లిన్ తదితర రోడ్డు భద్రతా సూచనలు ద్వారా ప్రచారం చేయడం జరిగిందని. ఈ యొక్క ఆడియో ప్రచారం వల్ల వేలాదిమంది కి అవగాహన కలిపించాము అని రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు.

## నాలుఎకరాల గడ్డివామి దగ్ధం




**బెల్లంకొండ, ప్రజాపాలన :** బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ఓ విషాదం చోటు చేసుకుంది. ఊరి నడిబొడ్డున బత్తుల శ్రీనివాసరావు అనే వ్యక్తి చుట్టుప్రక్కల ఇళ్ల మధ్యలో తన యొక్క ఖాళీ స్థలంలో నాలుగు ఎకరాల వరి గడ్డి వాము ను ఏర్పాటు చేశాడు. ఈ రోజు ఆ వరి గడ్డి వాముకు ఎవరో అనుమానితులు నిప్పంటించగా పూర్తి గడ్డివాము తగలబడి పోయింది. ఈ క్రమంలో పెద్దపెద్ద మంటలు ఎగిసి పడుతుండడంతో గ్రామస్తులు భయపడి అగ్నిమాపక సిబ్బందికి కాల్ చేయగా తక్షణమే వారు స్పందించి మంటలను అదుపు చేశారు. దురదృష్టవశాత్తు గడ్డి పూర్తిగా కాలిపోయి బూడిద లా మారింది. ఈ క్రమంలో బాధితుడు బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 40 వేల రూపాయల విలువ గల గడ్డిని నష్టపోయానని ఈ విషయంపై పోలీసులు విచారణ చేపట్టి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకొని, ఇటువంటి కార్యకలాపాలను ఇంకెక్కడా జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసులను కోరారు.

# రేషన్ పంపిణీ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి

**ఇచ్చిన మాట ప్రకారం 18 నెలలోనే "ప్రజల వద్దకు పాలన" తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**







**నరసరావుపేట. ప్రజాపాలన :** ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా పంపిణీ వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. పౌర సరఫరాల శాఖకు సంబంధించిన 9,260 రేషన్ సరుకుల సరఫరా వాహనాలను ఈ గురువారం ప్రారంభించారు. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన 2,500 రేషన్ డోర్ డెలివరీ వాహనాలను విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. నవరత్నాల లోని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సీఎం జగన్ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేస్తున్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో చేయని వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డి రేషన్ సరుకుల కోసం లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను గుర్తు పెట్టుకుని ఇంటి వద్దకే వారికి రేషన్ సరుకులు అందిస్తామని ప్రకటిం చారు.

అందులో భాగంగా ఈరోజు రేషన్ సరుకులను చేర వేసే వాహనాలను ప్రారంభించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యాన్ని, సరుకులను డోర్ డెలివరీ చేయడం కోసం ఈ వాహనాలు సిద్ధమ య్యాయి .

అంతేకాకుండా రేషన్ సరుకులు సకాలంలో ఇళ్లకు చేరుతున్నాయా లేదా అనేది తెలుసుకోవడం కోసం అన్ని మొబైల్ వాహనాలకు జీపీఎస్ అమర్చారు. కల్తీకి ఆస్కారం లేకుండా ప్రతి బస్తా కు సీల్, ప్రతి సంచికీ యూనికోడ్ ఉండడంవల్ల ఆన్లైన్ ట్రాకింగ్ చేసి రేషన్ అక్రమాలను అరికట్టడానికి ఏర్పాటు చేశారు. కార్డుదారులు మొబైల్ యాప్ ద్వారా పంపిణీ వివరాలను రియల్ టైంలో కూడా తెలుసుకోవచ్చు. ఈ వాహనాలు నెలలో సగటున 18 రోజులు లబ్ధిదారులకు రేషను అందించాలి . ప్రతి రోజూ సగటున 90 కార్డులకు తగ్గకుండా రేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో నూతన విధానానికి శ్రీకారం చుట్టిన ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి తాజా నిర్ణయంతో లబ్ధిదారులకు అందరికీ నాణ్యమైన రేషన్ సకాలంలో చేరుతుందని, రైతు భరోసా, అమ్మఒడి లాంటి నవరత్నాలు లో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని తమ గడప వద్దకే చేరవేస్తున్నామని దీని ద్వారా ప్రజల వద్దకే పాలన సాధ్యమవుతుందని తెలిపారు.

నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు. అదే విదంగా నేడు ఈ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన 47 వాహనాలను జెండా ఊపి ప్రారంభించటం జరిగిందని ఫిబ్రవరి1వ తారీఖు నుండి ఇంటి వద్దకే రేషన్ సరుకులు సరఫరా చేస్తామని తెలియజేసారు.

# రచ్చరచ్చగా కృష్ణా బోర్డు వ్యవహారం




**విజయవాడ, జనవరి 21 (ప్రజాపాలన) :** ఓ అర్థం. ఓ పరమార్థం.. ఓ రూలు.. ఓ యాక్సెప్టెన్సీ.. ఓ ఉపయోగం ఉండాలికదా. సర్కార్ అయి ఉండి.. ఏం డెసిషన్ తీసుకుంటున్నారో తెలీకుంటే ఎలా చెప్పండి. ప్రజల్లో తిరిగాం.. అందరినీ కలిశాం అంటూ.. సీఎం జగన్ ఎన్నెన్నో మాటలు చెబుతారు కదా. ప్రజలకి ఏం చేయాలి. అది ఎప్పుడు చేయాలి.. అది ఎక్కడ చేయాలి అనే క్లారిటీ ఉండాలి కదా. మినిమం కామన్ సెన్స్ లేని డెసిషన్లు తీసుకునే ఆఫీసర్లని కంట్రోల్ చేయాలి కదా. అందరినీ దారిన పెట్టి.. చుక్కానీ తీసుకుని నడిపించాల్సింది జగనే కదా. మరి ఆఫీసర్ల నిర్ణయాలే అలా ఉంటాయో.. పోనీ మినిస్టర్లు.. సీఎం జగన్ చెప్పే సలహాలే అలా ఉంటాయో అర్థం కాదు. ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూ ఉండనే ఉంటుంది. క్రిష్ణా బోర్డు ఎవ్వారంలో కూడా ఇప్పుడు అదే కనిపిస్తోంది. కాలికి దెబ్బ తగిలితే కట్టు కాలుకే కట్టాలి. కాదు.. స్టైల్ గా ఉంటుంది.. తలపైనే కట్టుకుంటా అంటే ఎట్టా చెప్పండి. ఓ తిక్కలి మనిషి అలాంటి నిర్ణయం తీసుకున్నాడు అంటే ఓకే.. ఏపీ సర్కార్ అలాంటి నిర్ణయం తీసుకుంటే ఎలా చెప్పండి. క్రిష్ణా బోర్డు కార్యాలయం పెట్టాలి అనుకుంటున్నారు. ఓకే.. వెల్ అండ్ గుడ్ మంచిది. చాలా సమస్యలు పరిష్కారాలూ అవసరం. కాస్త ఎక్కువ మంది సిబ్బందిని కూడా అటాచ్ చేసి.. వాళ్లకి మరికాస్త మంచి ఫెసిలిటీస్ ఇచ్చి.. ఉన్న ప్రాబ్లమ్స్ అన్నీటినీ సాల్వ్ చేసే దిశగా.. రైతుల్ని ఆదుకునే దిశగా కృషి చేయమని చెప్పాలి. కానీ ఆ ఆఫీస్ ఎక్కడ పెట్టాలి అంటే ఎవ్వరైనా ఏం చెబుతారు. విజయవాడలో పెట్టాలి. లేదంటే గుంటూరులో పెట్టాలి. కాదంటే కర్నూలులో పెట్టాలి. క్రిష్ణా నది ఒడ్డున ఈ టౌన్స్ ఉన్నయ్ కాబట్టి ఈ ఏరియాలు అయితే బావుంటుంది.. సిబ్బందికి కూడా అందుబాటులో ఉంటుంది అంటారు ఎవ్వరైనా.కానీ.. జగన్ సర్కార్ ఏం అంటుందో తెలుసా.. తీసుకెళ్లి.. విశాఖలో పెడతారట. క్రిష్ణా నది పారేది.. ఏ జిల్లాల్లో.. బోర్డు ఎక్కడ పెడతారు. ఇటు రాయలసీమకి కూడా బోర్డు అవసరం ఉంటుంది. ఎక్కువ నీటి పారుదల ఎక్కడుంది. ప్రాజెక్టులు ఎక్కడున్నయ్. బోర్డ్ ఆఫీస్ ఎక్కడ పెడతాం అంటున్నారు. రెండు రాష్ట్రాల ప్రతినిధులు కూడా చర్చించుకునే అంశాలు ఉంటయ్. అన్ని ప్రాంతాల నుంచీ రైతు సంఘాలు బోర్డు దగ్గరికి వచ్చి.. ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే చెప్పుకునే అవకాశాలు ఉండాలి. కానీ.. పొయ్యి పొయ్యి ఉత్తరాంధ్రలో అటు మూలకి తీసుకెళ్లి పెడతానంటారేంటో అర్థం కాదు. ఆ సలహా ఇచ్చిన ఆఫీసర్ ని ఎవరికైనా సూపెట్టండయ్యా.. ఏంటయ్యా ఆ నిర్ణయాలు అంటూ.. ఇరిటేట్ అవుతున్నారు జనాలు.. రైతు సంఘాలు

# తమ్ముళ్లలో లోకల్ ఫీవర్

**విజయవాడ, జనవరి 21, (ప్రజాపాలన) :** ఏపీలో స్థానిక ఎన్నికలు జరగకుండానే సమరం మాత్రం జరిగిపోతోంది. ఎక్కడైనా ఎన్నికలు జరిగితేనే వేడి వాడి ఉంటుంది.కానీ ఏపీలో మాత్రం అసలు ఎన్నిక అన్నదే లేదు. కానీ ఏడాదిగా పంచాయతీ మాత్రం అలాగే సాగుతోంది. దీనికంతటికీ కారణం రెండు బలమైన ప్రాంతీయ పార్టీల మధ్య సాగుతున్నరాజకీయ సంఘర్షణ. ఒకరిని ఒకరి ఎలిమినేట్ చేసుకునేందుకు ఆడుతున్న భయంకరమైన రాక్షస క్రీడ. దాని వల్లనే స్థానిక ఎన్నికలు కూడా అందులో భాగమైపోతున్నాయి.ఏపీలో జగన్ సర్కార్ బంపర్ మెజారిటీతో అధికారలోకి వచ్చిన సంగతి తెలిసిందే. 151 సీట్లు యాభై శాతం మేర ఓట్లు అంటే అది అద్భుతమైన విజయంగానే చూడాలి. నిజానికి జగన్ కూడా ఇటువంటి విజయాన్ని కలలో కూడా ఊహించలేదు అంటారు. జగన్ లెక్కలు 125 సీట్ల దగ్గరే ఆగిపోయాయని చెబుతారు. మరి మొత్తానికి మొత్తం అసెంబ్లీని చుట్టేస్తూ జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే ఆషామాషీ గెలుపు గా చూడకూడదు. ఆ విజయం అందించిన ఫీవర్ నుంచి ఇప్పటికీ జగన్ కానీ ఆయన పార్టీ కానీ బయటపడలేకపోతున్నారు. దాన్ని రిపీట్ చేయాలని కూడా కసిగా ఎదురుచూస్తున్నారు.గత ఏడాది మార్చిలో ఏ మాత్రం వ్యవధి ఇవ్వని విధంగా లోకల్ బాడీ ఎన్నికల షెడ్యూల్ ని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఒకేసారి పంచాయతీ నుంచి మునిసిపల్ కార్పోరేషన్ దాకా కేవలం ఇరవై రోజుల్లో ఎన్నికలు అంటూ షెడ్యూల్ విడుదల అయింది. నాడు ఉన్నది కూడా ఎన్నికల అధికారిగా ఇదే నిమ్మగడ్డ రమేష్ కుమార్. ఇక వైసీపీకి ఏకగ్రీవాలు చూస్తే నాడు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికం జరిగాయి. బహుశా ఆ షెడ్యూల్ వైసీపీ దూకుడు చూస్తే టీడీపీకి వెన్నులో వణుకు పుట్టి ఉంటుంది. ఇలా అయితే కనీస మాత్రంగా కూడా సీట్లూ ఓట్లూ రాలవని టీడీపీ వ్యూహకర్తలకు అర్థమైపోయింది. దానికి తోడు కరోనా రావడంతో దాన్ని సాకు చూపి నిమ్మగడ్డ ఎన్నికలను వాయిదా వేశారు. అక్కడితో అసలు కథ మొదలైపోయింది.ఇక నిమ్మగడ్డ ఉండగానే ఎన్నికల క్రతువు జరిగితే చాలా వరకూ గెలుపు అవకాశాలు ఉంటాయని చంద్రబాబు ఆయన పార్టీ ఆలోచన చేస్తోంది. నిజానికి టీడీపీకి క్షేత్ర స్థాయిలో బలం ఉంది కానీ నూటికి తొంబై శాతం పైగా సీట్లు గెలవడానికి వైసీపీ వేస్తున్న ఎత్తులే పసుపు పార్టీని కలవరపెడుతున్నాయి. ఎటూ నిమ్మగడ్డతో ప్రభుత్వానికి చెడింది కాబట్టి ఆయన్ని అడ్డం పెట్టుకుని ఎన్నికలకు వెళ్తే బాగా గెలుచుకొవచ్చు అన్నది టీడీపీ థియరీ. కొత్తగా మరో అధికారి కనుక వస్తే ఇక టీడీపీకి ఎన్నికల్లో భంగపాటు తప్పదు అన్నది నిజం. ఎందుకంటే ప్రభుత్వంతో సంప్రదించి ఆ అధికారి ఎన్నికలను పెడతారు, ఇక ఎటూ చేతిలో పవర్ తో పాటు వైసీపీ దూకుడు, జగన్ జోరు తెలిసిందే. దాంతో కసిగా వైసీపీకి నూరు శాతం విజయం తేవడానికి మంత్రులు ఎమ్మెల్యేలు రెడీగా ఉంటారు. అదే కనుక జరిగితే టీడీపీని క్షేత్ర స్థాయిలో పూర్తిగా తొక్కేసినట్లే. అందుకే నిమ్మగడ్డను పావుగా మార్చి అయినా స్థానిక ఎన్నికలు ఇపుడే అంటూ టీడీపీ తెగ హడావుడి చేస్తోంది. కానీ సీన్ చూస్తూంటే నిమ్మగడ్డ రిటైర్ అవుతారేమో కానీ ఎన్నికలు జరిగేలా లేవు. మరి ఆ మీదట ఏపీలో ఎపుడు లోకల్ బాడీ ఎన్నికలు వచ్చినా ఎలిమినేట్ అయ్యేది నూరు శాతం టీడీపీయే.

# రంగరాజు మీద ఆశలు సన్నగిల్లుతున్నాయా..?

**ఏలూరు, జనవరి 21 (ప్రజాపాలన) :** బిజేపీలో కీలక నేతగా ఉన్న మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు.. తన కుమారుడు రంగరాజును వైసీపీ లోకి పంపించిన విషయం తెలిసిం దే. వెళ్లీ వెళ్లడంతోనే ఆయనకు వైసీపీ అధినేత జగన్ కూడా మంచి ఛాన్స్ ఇచ్చారు. పార్టీలో ఉండి.. పార్టీ తరఫున గెలిచిన నరసాపురం ఎంపీ రఘురామరాజు అసమ్మతి నాయకుడిగా మారిపోయి.. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న సమయంలో ఆయనకు చెక్ పెట్టేలా.. రఘు సామాజిక వర్గానికే చెందిన రంగరాజుకు నరసాపురం పార్లమెంటు ఇంచార్జ్ పదవిని కట్టబెట్టారు. ఫలితంగా ఆయన దూకుడు చూపించి.. రఘురామరాజుకు చెక్ పెడతారని భావించారు. అంతేకాదు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గంలోని నేతలకు



కూడా రంగరాజు ఎలా చెబితే అలా వినాలనే ఆదేశాలు కూడా పంపించారు.దీనిని బట్టి రంగరాజు దూకుడు ప్రదర్శిస్తారని, పార్టీని ముందుకు నడిపిస్తున్నారని అందరూ అనుకున్నారు. అయితే పార్టీలో చేరి దాదాపు 9 నెలలు గడిచినా రంగరాజు ఎక్కడా దూకుడు చూపించలేకపోతున్నారనేది తాజా సమాచారం. అంతేకాదు.. పార్టీలో నేతలకు కూడా ఆయన అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారట. అత్యంత కీలకమైన నరసాపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. పైగా జనసేనకు కూడా ఇక్కడ గట్టి పట్టుంది. వైసీపీ ఈ ఎంపీ సీటును కేవలం 26 వేల ఓట్ల తేడాతోనే గెలుచుకుంది. పైగా గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా రంగంలోకి దిగిన నాగబాబు మూడో ప్లేస్‌లో నిలిచినా 2.50 లక్షల ఓట్లు సాధించారు.ఇక ఈ పార్లమెంటు పరిధిలోనే టీడీపీ ఉండి, పాలకొల్లు సీట్లు భారీ మెజార్టీతో గెలుచుకుంది. అలాంటి చోట వైసీపీని మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనేది పార్టీ సీనియర్ల మాట. దీనిని దృష్టిలో పెట్టుకునే అటు ఆర్థికంగా, ఇటు రాజకీయంగా కూడా బలంగా ఉన్న రంగరాజుకు అవకాశం ఇచ్చారు. కానీ, రంగరాజు మాత్రం నియోజకవర్గంలో పర్యటించడమే లేదు. పార్టీ నేతలతో కలిసి పని చేయడం లేదు. స్థానిక సమస్యలపై పట్టు సాధించలేక పోతున్నారట. పోనీ.. ఇదేమన్నా రంగరాజుకు కొత్త నియోజకవర్గమా? అంటే.. కాదు. గత 2014 ఎన్నికల్లో గోకరాజు గంగరాజు బీజేపీ తరఫున విజయం సాధించారు. అలాంటి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ రంగరాజు పరిచయమే. అయినప్పటికీ.. ఆయన ఎక్కడా దూకుడు చూపించలేక పోతున్నారనేది తాజాగా వైసీపీ చేసిన అధ్యయనంలో తేలింది. చివరకు ఆయన పనితీరుపై అటు అధిష్టానమే కాదు స్థానికంగా ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఏ మాత్రం సంతృప్తికరంగా లేరు. అసలు ఆయన ఎవ్వరిని కలుపుకుని వెళదామన్న ఆలోచనలోనే లేరట. దీంతో ఇక్కడ ఇంచార్జ్ బాధ్యతల నుంచి రంగరాజును తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే.. ఎవరికి పగ్గాలు ఇవ్వాలనే విషయంలో మాత్రం పార్టీలో క్లారిటీ లేదు. క్షత్రియ సామాజిక వర్గంతో పాటు కాపులు కూడా బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో వైసీపీ మళ్లీ గెలుపు గుర్రం ఎక్కాలంటే.. సరైన నాయకుడి అవసరం ఉందని? రంగరాజు వల్ల పనిజరగదని సీనియర్లు సైతం అభిప్రాయ పడుతుండడం గమనార్హం.

# సవాళ్లు... ప్రమాణాలు... ఏపీలో కొత్త ట్రెండ్

**విజయవాడ, జనవరి 21, (ప్రజాపాలన) :** ఏపీలో వైసీపీ లీడర్లు మామూలుగా లేరు. పూనకాలు వచ్చిన పీరుల్లా ఊగిపోతున్నారు. ఊ అంటే రా అంటారు.. ఆ అంటే రా అంటారు. పోనీ వస్తారా అంటే రారు. ప్రజా ప్రతినిధులు ఏం చేయాలి. మన వైసీపీ లీడర్లు ఏం చేస్తున్నారు. పొద్దున్నే లేశ్నమా.. ఇంటి ముంగట్కి వచ్చిన జనాల మాటలు విన్నమా.. వాటి గురించి వాకబ్ చేసినమా.. పల్లెటూళ్లల్లో ఏమైనా ప్రాబ్లమ్స్ ఉన్నయని చెబితే తెలుసుకున్నమా.. ఆఫీసర్లతో మాట్లాడుకున్నమా.. కాంట్రాక్టులు గట్రా ఏమైనా ఉంటే చూస్కున్నమా.. జనంతో మాట్లాడుకున్నమా.. పై ఆఫీసర్లతో డీలింగ్స్ ఏమైనా ఉంటే చూస్కున్నమా.. వేరే మినిస్ట్రీస్ కి సంబంధించిన వర్క్స్ ఉంటే.. ఆయా శాఖలో మినిస్టర్లతో మాట్లాడుకున్నమా.. ఏదైనా కొత్త ప్రాజెక్ట్ తీసుకొచ్చి నలుగురికీ ఉపయోగ పడే పని చేశ్నమా.. ఓ పావలానో.. అర్ధరూపాయో మిగుల్చుకుని.. మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఖర్చులకి దాచుకున్నమా.. అట్లుండాలి అనేది జనం ఇంటెన్షన్. అసలు పొలిటికల్ లీడర్లు తిన్నా.. జనం పట్టించుకోరు. మాకేం చేశారు అనేది మాత్రమే చూస్తారు. అలా కమర్షియల్‌గానే ఆలోచిస్తున్నారు. కానీ.. పొలిటికల్ లీడర్లు ఏం చేస్తున్నారు. ప్రజాసేవ చేస్తాం అని గెలిచిన లీడర్లు ఏం చేస్తున్నారు. కొట్టండ్రా తొడలు.. తియ్యండ్రా బండ్లు.. పేల్చండిరా బాంబులు.. అమ్మో.. ఎన్ని డైలాగులో.. తెలుగు సినిమాల్లో కూడా ఇన్ని డైలాగులు రాసుడు ఏ రైటర్ వల్లా కాదు. ఇక వల్గర్ మాటలు ఉన్నాయి చూడండి.. ఆహా.. బీ గ్రేడ్ సినిమాల్లో కూడా అలాంటి మాటలు మాట్లాడరు. ఈ మధ్య ఈ ఎవ్వారం ఇంకా ముదిరింది. ఆ మధ్య వైసీపీ లీడర్ విజయసాయి మొదలెట్టారు. విజయసాయి, వెలగపూడి మధ్య ప్రమాణాల ఇష్యూ నడిచింది. ప్రమాణాలు చేస్తావా.. నెత్తిన నీళ్లు పోస్కుంటవా.. నీళ్లల్లో మునిగి లేస్తవా అంటూ.. చాలానే జరిగింది. విజయసాయి ప్రమాణాల సవాల్ ని.. వెలగపూడి కూడా బానే సీరియస్‌గా తీసుకున్నారు. రా ఇద్దరం కలిసి ప్రమాణం చేద్దాం అన్నారు వెలగపూడి. వైసీపీ వాళ్లేమో.. సాయిబాబా మీద ప్రమాణం చేయి.. షిరిడీకెళ్లి ప్రమాణం చేయి అంటూ ఏదేదో అన్నారు. వెలగపూడి రామక్రిష్ణ కూడా విజయసాయి వస్తే ఇద్దరం కలిసి చేద్దాం అన్నారు. ఇక నిన్న మొన్న చూస్తూనే ఉన్నాం కదా. వైసీపీ లీడర్లు ఎక్కడా తగ్గడం లేదు. కొడాలి నానీ ఏమో.. దేవి నేని ఉమకి సవాల్ చేశారు. రా చూస్కుందాం నిన్ను మీడియా ముందే కొడతా అదీ ఇదీ అంటూ.. నోటికొచ్చిందీ అనేశారు. మరి దేవినేని ఉమా ఆగుతారా చెప్పండి. ఆయన తొడగొడితే ఈయన మెదల కుండ ఉండలేరు కదా. సరే మరి రా చూస్కుందాం అన్నారు. కానీ.. కొడాలి నాని పత్తా లేరు. గొల్లపూడి సెంటర్‌లో రచ్చ అంతా ఇంతా కాదు. తొడగొట్టుడు ఎందుకు.. గప్ చుప్ కావడం ఎందుకు.. సరే.. పోలీసు లొచ్చారు అరెస్ట్ చేశారు. మళ్లీ వదిలేశారు. ఇదంతా రెగ్యులర్ ప్రాసెస్సే.. మళ్లీ ఇప్పుడేమో.. వల్లభనేని వంశీ తయారయ్యారు. మీ ఇంటికే వస్తాంరా చూస్కుందాం అంటున్నారు. అవసరమా.. అసలు అవసరమా ఈ డైలాగులు. మొన్న కూడా జేసీ ఇంటి ఎవ్వారంలో కూడా ఇలాంటిదే జరిగింది. కర్రలు.. గ్రూపులు అడ్డడ్డే... ఏపీలో రాజకీయాలు నడుస్తున్నాయా.. రౌడీ యిజాలు నడుస్తున్నాయా అంటే.. ఎవ్వరి దగ్గరా ఆన్సర్ లేదు. పూనకంలో ఊగే ఏ ముగ్గురు నలుగురు కార్యకర్తలో తప్ప.. జనానికి వీళ్ల సవాళ్లతో పనే లేదు. మీ రాజకీయాలు మీరు ఎక్కడన్నా చేసుకోండి కానీ.. మాకేదైనా మంచి పని చేసి పెట్టరూ ప్లీజ్ అంటున్నారు. రోజంతా వార్తలు చూసినా మీ గొడవే తప్ప.. మా గోడు ఎక్కడా కనిపించట్లేదయ్యా.. మీరు కాస్త నోరు అదుపులో పెట్టుకోండయ్యా లీడర్లు అని మొత్తుకుంటున్నారు. అయినా.. జనాలు మారిపోయారు. ఆ విషయం ఈ లీడర్లకి అర్థం కావడం లేదు. మనకి ఏం మంచి జరుగుతుంది. మంచి పని చేసే లీడర్ ఎవరు అని చూస్తున్నారే తప్ప.. పాత కాలంలో లాగా.. పంతాలకి పోయే విషయంలో జనాలు వెనక్కి తగ్గారు. ఎంత ప్రశాంతంగా ఉందామా అని చూస్తున్నారు. కానీ.. లీడర్లు మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. ఈ టైంలో.. ప్రజా సమస్యల్ని.. ఉన్న ఇష్యూస్‌ని డైవర్ట్ చేస్తూ.. ఏవేవో మాట్లాడుతున్నారు లీడర్లు.


# డీఎంకేకు సింబల్ కష్టాలు



**చెన్నై, జనవరి 21 (ప్రజాపాలన) :** ఏ ఎన్నకలయినా గుర్తు ప్రధానం. ప్రజలు ఓట్లేసేది గుర్తు చూసి మాత్రమే. సింబల్ ప్రతి ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే రాజకీయ పార్టీలు ప్రజల్లో బలంగా పాతుకు పోయిన తమ "ముద్ర" ను చెరిగిపోకుండా కాపాడుకుంటాయి. పార్టీ మనుగడ కూడా గుర్తు మీదనే ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు తమిళనాడు ఎన్నికలలో గుర్తు ల విషయం కూటమిలో ఇబ్బందిగా మారింది. ప్రధానంగా డీఎంకేలో గుర్తు అంశం చర్చనీయాంశమైంది.డీఎంకే కూటమిలో అనేక పార్టీలున్నాయి. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో కూటమిలోని పార్టీలకు డీఎంకే స్థానాలను కేటాయించాల్సి ఉంటుంది. సీట్ల సర్దుబాటు అంశం ఇంకా డీఎంకేలో కొలిక్కి రాలేదు. ఈసారి వీలయినన్ని తక్కువ స్థానాలను తమ మిత్ర పక్షాలకు కేటాయించాలన్న ఆలోచనలో డీఎంకే ఉంది. అధికారంలోకి వస్తామన్న నమ్మకమే ఇందుకు కారణంగా చెప్పొచ్చు. అందుకే తక్కువ స్థానాలతో సరిపెట్టాలని డీఎంకే అధినేత స్టాలిన్ భావిస్తున్నారు.డీఎంకే కూటమిలో కాంగ్రెస్ ప్రధాన మిత్రపక్షం. దీంతో పాటు ఎండీఎంకే, సీపీఐ, సీపీఎం, డీపీఐ, ఐయూఎంఎల్, మణిదనేయ మక్కల్ కట్చి పార్టీలున్నాయి. అంటే డీఎంకే కాకుడా ఆరు పార్టీలున్నాయి. ఈ పార్టీలన్నింటీకి సీట్ల సర్దుబాటును చేయాల్సి ఉంది. ఈసారి డీఎంకే ది అధికారం ఖాయమన్న సర్వే ఫలితాలతో ఎక్కువ స్థానాలను డీఎంకే మిత్రపక్షాలు ఆశిస్తున్నాయి. తమకు పట్టున్న ప్రాంతాల జాబితాను ఇప్పటికే డీఎంకేకు ఆ పార్టీలు సమర్పించినట్లు తెలుస్తోంది.అయితే గత కొంతకాలంగా డీఎంకే అధినేత స్టాలిన్ మిత్ర పక్షాలు ఎవరైనా తమ గుర్తుపై పోటీ చేయాలని చెబుతూ వస్తున్నారు. జాతీయ పార్టీ కావడంతో కాంగ్రెస్ ఇందులో మినహాయింపు ఉండే అవకాశాలున్నాయి. మిగిలిన చిన్నా చితకా పార్టీలకు మాత్రం ఆ అవకాశం ఇవ్వబోనంటున్నారు. కానీ ఇందుకు ఆ పార్టీలు అంగీకరించడం లేదు. పార్లమెంటు ఎన్నికలలో ఈ ఫార్ములానే స్టాలిన్ పాటించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తమకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తుపైనే పోటీ చేస్తామని చెబుతున్నాయి. మొత్తం మీద ఈ అంశం డీఎంకేకు చికాకు తప్పేట్లు లేదు.

# ధర్మాన సోదరుల మధ్య గ్యాప్

**శ్రీకాకుళం, జనవరి 21, (ప్రజాపాలన) :** కాకుళం జిల్లాలో బలమైన రాజకీయ కుటుంబంగా ఉన్న ధర్మాన సోదరులు ఇప్పుడు మాట్లాడుకోవడం లేదా ? ఇద్దరూ ఒకే పార్టీలో ఉన్నా.. అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారా ? ముఖ్యంగా ధర్మాన ప్రసాదరావు.. ఇటు పార్టీలోను, అటు ప్రభుత్వానికి కూడా కడు దూరం పాటిస్తున్నారా ? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. వాస్తవానికి ఇద్దరు సోదరులు కూడా కలివిడిగా ఉంటారు. వైసీపీలో ఇద్దరూ కలిసే రాజకీయాలు చేశారు. అయితే.. ఇటీవల కాలంగా ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యేగా ఉన్నందున ప్రొటొకాల్ ప్రకారం.. ఏదైనా కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉంటే.. ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్నారు.ఇటీవల పేదలకు ఇళ్ల పంపిణీ కార్యక్రమాలకు కూడా తన నియోజకవర్గంలో ఏదో తూతూ మంత్రంగా వచ్చి వెళ్లిపోయారనే టాక్ ధర్మాన ప్రసాదరావు విషయంలో వినిపిస్తోంది. అదే సమయంలో తను పాల్గొనాల్సిన పార్టీ కార్యక్రమాలకు తన కుమారుడు రామ్ మనోహర్‌ను పంపుతున్నారు. సరే.. వారసుడిని ఎంట్రీ చేస్తున్నారా? అంటే.. ఇంకా ఇప్పుడే కాదనే టాక్ వినిపిస్తోంది. మరి ఇంతగా ధర్మాన ప్రసాదరావు సైలెంట్ అయిపోవడానికి కారణమేంటని ఆరాతీస్తే.. పదవి విషయంలోనే ఆయన మదన పడుతున్నారని అంటున్నారు అనుచరులు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మంత్రిగా పనిచేసిన ధర్మాన ప్రసాదరావుకు చాలానే అనుభవం ఉంది. పైగా ఆచితూచి మాట్లాడతారనే పేరు కూడా సంపాయించుకున్నారు.పదేళ్ల కాంగ్రెస్ పాలనలో



ధర్మాన శ్రీకాకుళం జిల్లాలో ఓ రేంజ్‌లో చక్రం తిప్పారు. నిజంగా మంత్రి పదవిని ఎలా అనుభవించాలి? దాంతో ఎలా శాసించాలి ? ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాల్లో ఆయనకు తిరుగులేకుండా పోయింది. ఈ క్రమంలోనే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. తనకు మంత్రి పదవి ఖాయమని అనుకున్నారు. కానీ, అనూహ్యంగా తన అన్న కృష్ణదాస్‌కు పదవి దక్కి.. తనను పక్కన పెట్టడంతో.. అప్పటి నుంచి ధర్మాన ప్రసాదరావు ముభావంగానే ఉంటున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ధర్మాన అసలు ఏ మాత్రం రాజకీయాలపై ఆసక్తి లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇక, త్వరలోనే పార్టీలో మంత్రి పదవుల తీరు మారనుందనేది తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత మంత్రులను మారుస్తామంటూ.. జగన్ గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలో తనకు పదవి ఖాయమని అనుకున్నారు. అయితే.. కృష్ణదా స్‌ను తొలగించేది లేదనే సంకేతాలు.. జగన్ నుంచి వస్తున్నాయి. పార్టీ కోసం.. ఆయన త్యాగం చేశారని.. వైఎస్ కుటుంబానికి కూడా చాలా సఖ్యతగా ఉన్నారని.. అందుకే కృష్ణదాస్‌ను ఐదేళ్లూ మంత్రిగా కొనసాగిస్తారని సీనియర్లు చెబుతున్నారు. ఇక కొద్ది రోజుల క్రితమే ఆయనకు డిప్యూటీ సీఎంగా కూడా ప్రమోషన్ వచ్చింది.ఇక జిల్లా రాజకీయాల్లో ఆయన లోపాయికారిగా ఉంటారన్న నివేదిక జగన్ వద్ద ఇప్పటికే ఉంది. ఇక జిల్లాలో వైసీపీకి పూర్తి అనుకూలంగా మారుతోన్న ఓ సామాజిక వర్గం నేతలు కూడా ధర్మాన ప్రసాదరావుకు వ్యతిరేకంగా జగన్ దగ్గర చేస్తోన్న లాబీయింగ్ ఫలిస్తున్నట్టే కనిపిస్తోంది. ఇక కృష్ణదాస్‌ను కంటిన్యూ చేస్తే ఒకే కుటుంబానికి చెందిన వారికి రెండు పదవులు దక్కే అవకాశం లేదు. దీంతో ధర్మాన ప్రసాదరావు.. ఇప్పుడు ఫుల్లుగా సైలెంట్ అయ్యారని చెబుతున్నారు పరిశీలకులు.

# మళ్లీ తెరపైకి నందిగ్రామ్

**కోల్‌కత్తా, జనవరి 21 (ప్రజాపాలన) :** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ఇంకా నాలుగైదు నెలల సమయం ఉండగానే అప్పుడే రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. బెంగాల్‌లో అధికారాన్ని ఎలాగైనా నిలుపుకోవాలనే పట్టుదలతో ఉంది దీదీ. మమతా కోటను బద్దలు కొట్టి తీరతామని ఓ పక్క బీజేపీ వ్యూహాలు రచిస్తున్నాయి. ఇక పార్టీల్లో వలసలు, బీజేపీ, తృణమూల్ ఘర్షణలతో సై అంటే సై అంటున్నాయి రెండు పార్టీలు. టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ ప్రత్యర్థులతో పోటీకి సై అంటున్నారు. బీజేపీపై పైచేయి సాధించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. బెంగాల్‌లో పాగా వేసే దిశగా పావులు కదుపుతున్న కమలం పార్టీకి చెక్ పెట్టేలా ఓ సంచలన ప్రకటన చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నందీగ్రామ్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగనున్నట్టు ప్రకటించారు దీదీ. పదేళ్ల క్రితం దీదీకి అధికారాన్ని తెచ్చిపెట్టిన రైతు ఉద్యమ కేంద్రమే?. ఈ నందీగ్రామ్. అంతేకాదు వీలైతే కోల్‌కతాలోని భవానిపూర్ నుంచీ కూడా పోటీ



చేస్తానని మమత తెలిపారు. నందిగ్రామ్.. సువేందు అధికారి సొంత నియోజకవర్గం. మమతా బెనర్జీకి నమ్మిన బంటులా ఉన్న సువేందు.. కొద్ది రోజుల క్రితం మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత ఆయన కమలం గూటికి చేరారు. నందిగ్రామ్ ప్రాంతం తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోట లాంటిది. 2006-08లో నందీగ్రామ్, సింగూర్‌లో భూసేకరణకు వ్యతిరేకంగా టీఎంసీ సామూహిక ఉద్యమాలు చేపట్టింది. 2008లో నిర్వహించిన ఈస్ట్ మిడ్నాపూర్ ఎన్నికల్లో టీఎంసీ అత్యధికంగా 35 స్థానాలను గెలుచుకుంది. ఇక అప్పట్లో జరిగిన ఉద్యమ ప్రభావంతో 2011 ఎన్నికల్లో నాటి సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య ఓడిపోయారు.

నందీగ్రామ్, సింగూర్ ఆందోళనల కారణంగా 34 ఏళ్ల కమ్యూనిస్టు పాలనకు తెరపడి.. దీదీ సీఎం అయ్యారు. అందుకే నందీగ్రామ్ తనకు లక్కీ ప్లేస్ అంటున్నారు మమతా. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో పాగా వేసేందుకు తద్వారా దీదీకి చెక్ చెప్పాలని బీజేపీ సర్కార్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కొన్ని నెలలుగా బీజేపీ అగ్ర నాయకులు కసరత్తు ముమ్మరం చేశారు. ముఖ్యంగా హోంమంత్రి అమిత్ షా, జెపీ నడ్డీ దూకుడుగా ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. మమతా బెనర్జీ పోటీ చేస్తా నని ప్రకటించగానే ఈవెం మాజీ సహచరుడు , మాజీ మంత్రి సువెందు అధికారిని ఈ నియోజకవర్గం నుంచి పోటీకి నిలబెడతామని బీజేపీ ప్రకటించింది. నందిగ్రామ్‌లో మమతను తాను 50 వేల ఓట్ల ఆధిక్యంతో ఓడిస్తానని, అలా చేయలేకపోతే రాజకీయాల నుంచి వైదొలగుతానని అధికారి ఇటీవల సవాల్ చేశారు. దీన్ని బీజేపీ కూడా సీరియస్ గా తీసుకుంది. తాజాగా కోల్‌కతాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొందరు రాళ్లు రువ్వారు. ఈ ర్యాలీలో పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్, సువేందు అధికారి పాల్గొన్నారు. మొత్తానికి పశ్చిమ బెంగాల్‌లో మరికొన్ని నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కమలం, తృణముల్ పోటాపోటి వ్యూహాలతో రసవత్తరంగా మారాయి.

# ఠాకూర్‌కు పోస్టుపై చర్చోపచర్చలు

**విజయవాడ, జనవరి 21 (ప్రజాపాలన) :** టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఆ ఐపీఎస్ దే కీరోల్. ఒకానొక దశలో టీడీపీ నేతలకంటే ఆ పోలీస్ బాసే వైసీపీ నేతల పై దూకుడుగా వెళ్లాడు. సీన్ మారింది వైసీపీ అధికారంలొకొచ్చింది ఆ అధికారి లూప్‌లైన్‌లోకి వెళ్లారు. కానీ సంవత్సరం తిరిగే సరికి వైసీపీ సర్కార్ లోనే ప్రాధాన్యత గల పోస్టు దక్కించుకున్నాడు. ఇప్పుడిదే అంశం అధికార వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కీలక పోస్ట్ ఎలా పట్టేశాడన్నదాని పై ఆసక్తికర చర్చ నడుస్తుంది. సాధారణంగా ఉన్నతస్థాయి అధికారుల్లో చాలామంది ఎవరు అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా వ్యవహరిస్తారు. ఎన్నికల సమయంలో డీజీపీగా ఉన్న ఠాకూర్.. తమను అణగదొక్కేందుకు ప్రయత్నించారని వైసీపీ ఆరోపించింది. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు రావడం.. అధికారం చేపట్టడంతో పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. అధికారుల బదిలీలలో ఫస్ట్ స్ట్రోక్ పోలీస్ బాస్‌పైనే పడింది. డీజీపీగా ఉన్న ఠాకూర్ ప్రింటింగ్ అండ్ స్టేషనరీ విభాగం కమిషనర్‌గా బదిలీ అయ్యారు. విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తి ఘటన సందర్భంగా ఠాకూర్ వ్యవహరించిన తీరు నాడు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి రుచించలేదు. ఆ ఘటనపై విచారణ జరగకముందే దాడికి పాల్పడింది వైసీపీ కార్యకర్తగా ప్రకటించారు ఠాకూర్.

అప్పట్లో చంద్రబాబు ఏం చెబితే అదే డీజీపీ హోదాలో ఠాకూర్ చెబుతున్నారని వైసీపీ నేతలు మండిపడ్డారు. ఇక వైసీపీ సర్కార్ రావడంతో రిటైరయ్యే వరకు ఆయన మెయిన్ లైన్‌లోకి వచ్చే అవకాశమే ఉండదని పోలీస్ వర్గాలు భావించాయి. అలాంటిది ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా ఠాకూర్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు సీఎం జగన్. ఈ అనూహ్య బదిలీ పై అధికార, రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగిన సాయిప్రసాద్, సతీష్‌చంద్ర వంటి అధికారులు కూడా తిరిగి కీలక బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పుడు ఠాకూర్ వంతు వచ్చిందని అనే వారు కూడా ఉన్నారు. ఠాకూర్ మరో మూడు నాలుగు నెలల్లో రిటైర్ అవుతున్నారు. పదవీ విరమణ చేసే సమయంలో కీలక పోస్టుల్లో ఉండాలని అధికారులు కోరుకుంటారు. అందుకే సంధికి ప్రయత్నించారట. వైసీపీ మీద కానీ వ్యక్తిగతంగా ఎలాంటి విరోధభావం లేదని వైసీపీ పెద్దలను కలిసి వివరణ ఇచ్చారట. ఇటు ప్రభుత్వం కూడా అధికారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తారనే ఆరోపణలు వాస్తవం కాదని చెప్పే ప్రయత్నం చేసిందని టాక్. అయితే ఠాకూర్ మళ్లీ లైమ్ లైట్‌లోకి రావడానికి నార్త్ ఇండియా లాబీ పనిచేసిందనే ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా.. డిజీపీగా పని చేసిన అధికారి ఒక్కసారిగా తెరమరుగై.. ఇప్పుడు కీలక పోస్టులోకి రావడం చర్చగా మారింది.

# వరాలు కురిపిస్తున్న దీదీ



**బెంగాల్, జనవరి 21 (ప్రజాపాలన) :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఉత్కంఠ రేపుతుంది. ఇక ఎన్నికల వేళ ఉచిత హామీలు ఏ ఎన్నికల్లోనైనా, ఏ రాష్ట్రంలోనైనా మామూలే. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో అదే జరుగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే మమత బెనర్జీ అసంతృప్త వర్గాలను సంతృప్తి పర్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తున్నారు. తాను గతంలో ఇచ్చిన హామీలను అమలుపర్చే దిశగా మమత బెనర్జీ అడుగులు వేస్తున్నారు. అధికార పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాటికి విలువ ఉంటుందా? అన్న ప్రశ్నకు గత ఆంధ్రప్రదేశ్ ఎన్నికలే ఉదాహరణ. ఎన్నికలకు ముందు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వరాల జల్లు కురిపించారు. పసుపు కుంకుమ పథకం కింద ఒక్కొక్క మహిళకు పదివేలు జమ చేశారు. రైతులకు రాయితీలు ప్రకటించారు. కానీ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఏ హామీలు, పథకాలు చంద్రబాబును విజయతీరాలకు చేర్చలేకపోయాయి. ఇప్పుడు మమత బెనర్జీ పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లో ఈసారి ఎన్నికలు ఉత్కంఠగా జరగనున్నాయి. ప్రధానంగా బీజేపీ దూసుకుపోతుం డటమే మమత బెనర్జీ ఆందోళనకు కారణం. ఇప్పటికే టీఎంసీకి చెందిన ముఖ్యనేతలందరూ పార్టీని వీడి బీజేపీలో చేరిపోయారు. దీంతో మమత బెనర్జీ బెంగాలీల మీద వరాలు కురిపిస్తున్నారు. కానీ ఆ వరాలకు ప్రజలు తలొగ్గరని బీజేపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్ని హామీలిచ్చినా, వరాలి చ్చినా మమత బెనర్జీని బెంగాలీలు నమ్మరంటున్నారు బీజేపీ నేతలు. ఇక కరోనా వ్యాక్సిన్ ను కూడా ఉచితంగా పంపిణీ చేస్తామని మమత బెనర్జీ ప్రకటించారు. వ్యాక్సిన్ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బీహార్ లోనూ బీజేపీ వ్యాక్సిన్ ఉచిత పంపిణీ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అదే రీతిలో ఇప్పుడు మమత బెనర్జీ కూడా వెళుతుంది. అయితే ఎన్నికలకు ముందు ఇచ్చే హామీలకు, అమలు చేసే పథకాలకు విలువ ఉంటుందా? లేదా? ప్రజలు అధికారంలో ఉన్న పార్టీ హామీలను విశ్వసిస్తారా? అన్నది మరికొద్దికాలంలోనే తేలనుంది.

# ఏ సర్టిఫికెట్ లీడర్ నాని

**విజయవాడ, జనవరి 21, (ప్రజాపాలన) :** ఒకప్పుడు వేరు.. నీతులు చెప్పాలంటే రాజకీయ నేతల తర్వాతనే ఎవ్వరైనా. పాటించినా పాటించక పోయినా వంద నీతులు చెబుతారు. జనాల్ని మంచి మార్గంలో నడవడానికి ట్రై చేస్తారు. అఫ్ కోర్స్.. అప్పుడు కూడావాళ్లపై నెగటివ్ కామెంట్స్ ఉన్నా.. బయటికి మాత్రం హుందాగా నడుచుకుంటారు. ప్రజల ముందు దేవుడిగా ఉండే ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు అలా కాదు ట్రెండ్ మారింది. ట్రెండ్ సెట్టింగ్ పనిలో ఉన్నారు. 2020 ఎఫెక్ట్ ఇంకాస్త గట్టిగా పడినట్లుంది. బూతుల్ని కూడా నీతుల్లా చెబుతున్నారు పొలిటికల్ లీడర్లు. మాటల్లో ఘాటు పెంచి.. మసాలా మాంచిగ దట్టించి.. బీ గ్రేడ్ సినిమా డైలాగుల్ని మించి పోయేలా చేస్తున్నారు. ఇక వైసీపీ లీడర్లు ఈ విషయంలో ఓ అడుగు ముందే ఉంటారని తెలిసిందే కదా. వారిలో కొడాలి నాని ఇంకాస్త స్పీడు. ఎక్కడా తగ్గరు. ఆల్రెడీ బూతుల మినిస్టర్ అని పేరొచ్చింది. తను ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టి.. పబ్లిక్ మీటింగ్ పెట్టినా.. అక్కడ వందల మంది ఉన్నా.. వేల మంది జనం ఉన్నా సరే.. ఆలోచించే ప్రసక్తే లేదు. మైక్ అందుకున్నారు అంటే దంచుడే. ఇక టీడీపీ లీడర్ల విషయంలో ఓ మెట్టు పైకెక్కి మరీ బూతులు మాట్లాడతారు. ఆల్రెడీ ఆయనకి రాజకీయ పాఠాలు నేర్పిందే టీడీపీ. ఇక్కడు ఉన్నన్నాళ్లూ క్రమ శిక్షణగానే కనిపించిన కొడాలి నాని. తర్వాత వైసీపీలోకి వెళ్లారు. కాస్త మినిస్ట్రీ కూడా ఇవ్వడంతో ఇంక ఆగడం లేదు. ఏ సర్టిఫికెట్ ఇచ్చే సినిమాల్లో కూడా బీప్ వేసే డైలాగులు కొడతారు. డైలాగులు కావు అవి.. బూతులు అనే విషయం జనం అందరికీ తెలుసు. ఆయన మాట్లాడే మాటలకి టీవీ వాళ్లు బీప్‌లు వేయరు.. నేరుగా జనంలోకి వెళ్తాయి అని కూడా తెలుసు. తనకి తాను మినిస్టర్ అనే విషయాన్ని మర్చిపోతారో ఏమో కానీ.. ప్రజాప్రతినిధి మాట్లాడకూడని మాటలు మాట్లాడుతుంటారు. ఒక విషయంపై వాదించడం వేరు.. కౌంటర్ చేయడం వేరు.. కామెంట్ చేయడంవేరు.. సపోర్ట్ చేయడం వేరు. ఇలాచాలారకాలు భావాలు ఉంటయ్. వాటికి తగ్గట్లు మాట్లాడుకోవడానికి ఎన్నో రకాలు మాటలు ఉంటయ్. కానీ.. కొడాలి నానికి మాత్రం బూతులే ఎక్కువగా వస్తుంటయ్. ఎక్కువగా కాదు.. పది మాటలు మాట్లాడితే అందులో నాలుగు బూతులే ఉంటయ్ అనడంలో ఎలాంటి డౌటూ అక్కర్లేదు. మరి మినిస్టర్ ఇలాగే బూతులు మాట్లాడుతూ.. సభ్య సమాజానికి ఏం మెస్సేజ్ ఇద్దామనుకుంటున్నారో ఏమో. ఆయనకే తెలియాలి.

# అష్టదిగ్బంధనంలో సైకిల్ పార్టీ

**విశాఖపట్టణం, జనవరి 21 (ప్రజాపాలన) :** తెలుగుదేశం పార్టీకి గడ్డు కాలం నడుస్తోంది అని చెప్పాలి. వైసీపీ వేసిన ఎత్తుల వల్ల ఆర్థికంగా పార్టీకి పెద్ద దిక్కుగా భావించే నేతలంతా జారిపోయారు. విశాఖ రాజకీయాలే తీసుకుంటే టీడీపీకి గట్టి పట్టుంది. అయితే జనంలో ఎంత అభిమానం ఉన్నా ఆర్థికంగా అండదండలు కూడా అవసరం. ప్రత్యేకించి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఏ పార్టీకైనా అది పరీక్షా సమయమే. వైసీపీ అధికారంలోకి రావడంతోనే విశాఖ మీద కన్నేసింది. అంతే కాదు తెలుగు దేశం పార్టీ ఆర్థిక మూలాలను కూడా కుదిపేసింది. ఆర్థికంగా గట్టి మనిషి అని పేరున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఇపుడు సైలెంట్‌గా ఉంటున్నారు. గంటా వంటి వారు అధికారంలో ఉన్నపుడు అంతా తామేనని కథ నడిపేవారు. నాడు పార్టీ పవర్‌లో ఉండడంతో ఎవరి అవసరం పెద్దగా లేకుండా పోయింది. కానీ ఇపుడు తెలుగుదేశం ప్రతిపక్షంలోకి చేరింది. అడుగు తీసి ముందుకు కదపాలంటే కష్టమే. అంతా కాసులతో పనే. కానీ ఈ కీలకమైన సమయంలో గంటా శ్రీనివాస్ సైడ్ ఒక్కసారిగా అయ్యారు. ఆయన తెలుగు దేశం పార్టీలో ఉన్నారా అంటే టెక్నికల్ గా మాత్రమే ఉన్నారనుకోవాలి. దీంతో గంటా శ్రీనివాస్ నుంచి ఆర్థికంగా సాయం ఏదీ అందకుండా పోతోంది. ఇక గంటా శ్రీనివాస్ అంత కాదు కానీ తెలుగుదేశానికి కొద్దో గొప్పో నగర రాజకీయాల్లో సహకరించే పెద్ద దిక్కు వాసుపల్లి గణేష్ కుమార్. ఆయన విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి వరసగా రెండవ మారు గెలిచారు. ఆయన నగర అధ్యక్షుడిగా పలు మార్లు పనిచేశారు. ప్రత్యేకించి పార్టీ విపక్షంలో ఉన్న వేళ వాసుపల్లి గతంలో నిలబెట్టిన తీరు అందరినీ ఆకట్టుకుంది. కానీ ఇపుడు ఆయన వైసీపీలోకి జంప్ చేశారు. దాంతో విశాఖ వంటి సిటీలో తెలుగుదేశం కార్యక్రమాలు పెద్దగా కనిపించకుండా పోయాయి. చంద్రబాబు పిలుపు ఇస్తున్నా పట్టించుకున్న వారు లేకుండా పోయారు. తొందరలో జీవీఎంసీ ఎన్నికలు వస్తున్నాయి. అధికారంలో ఉన్న వైసీపీకి నిధుల కొరత లేదు. పైగా చేతిలో పవర్ ఉంది. ప్రతీ డివిజన్ కి రెండు మూడు కోట్లు ఖర్చు చేయడానికైనా రెడీ అన్న వారే అక్కడ అభ్యర్థులుగా ఉన్నారు. మరి టీడీపీకి అంత సీన్ ఉందా అన్నదే ప్రశ్న. జీవీఎంసీ ఎన్నికల బాధ్యతలు ఎవరికి అప్పగించినా నిధుల విషయంలో చేతులు ఎత్తేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక ఉన్న ఎమ్మెల్యేలతో గణబాబు పశ్చిమకే పరిమితం. పైగా ఆయన ఆర్థికంగా అంత బలం కాదు. తూర్పు నుంచి వెలగపూడి రామక్రిష్ణ బాబు ఎమ్మెల్యేగా ఉన్నా ఆయన తన నియోకజవర్గం వరకూ చూసుకోవడమే కష్టమని అంటున్నారు. వైసీపీ ఆయన్ని టార్గెట్ చేయడంతో అన్నింటా చిక్కుల్లో ఆయన ఉన్నారు. మొత్తానికి వైసీపీ వేసిన ఆర్థిక చక్రబంధంలో చిక్కుకుని తెలుగుదేశం విలవిలలాడుతోంది అంటున్నారు. ఇలాగే సీన్ ఉంటే వైసీపీ దే మేయర్ పీఠమని కచ్చితంగా చెప్పేయవచ్చు అన్న విశ్లేషణలు ఉన్నాయి.

# రథయాత్రలో ప్రతి జిల్లా టచ్...

**విజయవాడ, జనవరి 21, (ప్రజాపాలన) :** ఏపీలో బీజేపీ స్పీడ్ పెంచింది. ఇన్నిరోజులు నిరసన కార్యక్రమాలతో సరిపెట్టిన కమల దళం ఇప్పుడు రాష్ట్రవ్యాప్త పర్యటనకు రెడీ అయ్యింది. వచ్చే నెల 4 నుంచి రథయాత్ర చేపట్టనుంది. దేవాలయాలపైదాడులు, డీజీపీగౌతమ్ సవాంగ్ ఆరోపణలు, తిరుపతి ఉప ఎన్నికపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు కాషాయం పార్టీ నేతలు. ప్రతి జిల్లాని టచ్ చేసేలా రాష్ట్ర పర్యటనకి సిద్ధమయ్యారు. అయితే ఇది తిరుపతి ఎన్నికల వ్యూహమా..తామే ప్రత్యామ్నం అని చెప్పే ప్రయత్నమా అన్న దానిపై ఏపీ రాజకీయాల్లో చర్చ నడుస్తుంది. బీజేపీ యాత్ర వెనుక పక్కా ప్లాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతర్వేది ఘటనలో బీజేపీ విశ్వరూపం ప్రదర్శించింది. అంతర్వేది వరకూ ర్యాలీకి పిలుపునిచ్చింది. ఐతే కరోనా కారణంగా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఐనా బీజేపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. భారీకేడ్లను దాటుకొని వెళ్లారు. బీజేపీ నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు సంధించారు. దాంతో అధికార పార్టీ సీబీఐ విచారణకు కోరింది. తాము డిమాండ్ చేయడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరిందని కమలం నేతలు చెప్పుకున్నారు. ఇప్పటి వరకు పాలన విషయాల్లో అంత ఘాటుగా రియాక్ట్ అవ్వని బిజెపి? ఇప్పుడు గేరు మార్చడం వెనుక ప్రత్యేక వ్యూహం కనిపిస్తుంది. అమరావతి విషయంలో డబుల్ గేమ్ అనే ముద్ర బిజెపికి మైలేజ్ తేకపోగా? డిఫెన్స్‌లో పెట్టేసింది. దీంతో తమ పేటెంట్ గా భావించే హిందుత్వ అంశాన్నే ఎత్తుకుంది. రాష్ట్రంలో జరగుతున్న పరణామాలు కూడా బిజెపి అటు వేగంగా అడుగులు వెయ్యడానికి దోహదం చేశాయి. దీంతో బిజెపి కపిల తీర్థం నుంచి రామతీర్థం వరకు యాత్రకు సిద్ధం అయ్యింది. ఐతే..రామతీర్థం విషయంలో మాత్రం అంతగా పోరాటం చేయలేకపోయింది. కాస్త ఆలస్యంగా రియాక్ట్ అయిన బీజేపీ నేతలు రెండు రోజుల పాటు పోరాటం చేసింది. ఈ విషయంలో టీడీపీ తీవ్రంగా స్పందించింది. చంద్రబాబు బోడికొండకు వెళ్లడం, హిందూ మతాన్ని వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని చంద్రబాబు కామెంట్లు చేశారు. ఈ ఎపిసోడ్‌లో బీజేపీ కంటే టీడీపీ గట్టిగా పోరాటం చేసిందన్న వాదనలు విన్పించాయి. దాంతో బీజేపీ ఈ ఇష్యూని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి మైలేజ్ పొందాలన్నది వ్యూహం. సోము వీర్రాజుకు బాధ్యతలు కట్టబెట్టిన తర్వాత కాస్త దూకుడు పెంచింది. అంతర్వేది రథం ఘటన నుంచి మొన్న జరిగిన రామతీర్థం ఇష్యూ వరకూ.. రోడ్డెక్కి ఫైట్ చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడింది. నిరసన కార్యక్రమాలు చేపట్టింది. వైసీపీతో నువ్వానేనా అన్నంత రేంజ్‌లో ఫైట్ చేసింది. ఐనా? అంత బలంగా ప్రజల్లోకి వెళ్లలేకపోయామన్న భావన పార్టీ కార్యకర్తల్లో ఉంది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడితే ఇటు క్యాడర్‌లోనూ ఉత్సహాన్ని నింపినట్లు అవుతందని పార్టీ నేతలు భావిస్తున్నారు. అందులో భాగంగానే వారం రోజులపాటు ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకా లు, పాలన విషయంలో ఆచి తేచి విమర్శలు చేసిన కలమ నాథులు.. దేవాలయల విషయంలో మాత్రం తీవ్రంగా రియాక్ట్ అవుతున్నారు. ప్రభుత్వాన్ని తిట్టే విషయంలో ఉన్న కట్లుబాట్లు, స్వీయ ఆంక్షలను సైతం పక్కన పెట్టి..దుమ్ము రేపుతు న్నారు. ఏపీ రాజకీయాలుఇన్నాళ్లు కులం చుట్టే నడిచాయి, నడిపించారు. కాలం మారింది. పార్టీలు మారాయి. ప్రభుత్వాలు మారాయి. ఇప్పుడు విధానాల్లోనూ మార్పులొచ్చాయి. ఇప్పుడు మతంచుట్టూరాజకీయం నడుస్తోంది.

# తిరుపతిలో వైసీపీ నేతలు.. రివర్స్ ఆలోచన

**తిరుపతి, జనవరి 21, (ప్రజాపాలన) :** పాలన సాగినంత కాలం తమకు తిరుగులేదనుకుంటారు. తమకు ఇచ్చే ఫీడ్ బ్యాక్ కూడా అదే చెబుతుండటంతో ఎవరూ తాము తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకోరు. కానీ ఏదైనా వ్యతిరేక ఫలితం వెలువడితే అప్పుడు పునరాలోచన మొదలవుతుంది. ఇప్పుడు జగన్ విషయంలోనూ అదే జరగాలని కొందరు పార్టీ శ్రేయోభిలాషులు సయితం ఆకాంక్షిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా దీర్ఘకాలం కొనసాగాలనుకుంటున్న వారు సయితం జగన్ ఒక దెబ్బ తగలాల్సిందేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో కొన్ని వివాదాస్పదం కాగా మరికొన్ని ప్రజోపయోగమైన నిర్ణయాలే. జగన్ గత పందొమ్మిది నెలలుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయానికే పరిమితమయ్యారు. అప్పుడప్పుడు హడావిడిగా జిల్లా పర్యటనలు తప్పించి పెద్దగా క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. జగన్ కు వచ్చే ఫీడ్ బ్యాక్ మొత్తం అధికారులు, పార్టీ సీనియర్ నేతలనుంచి వస్తున్నవే. అది సహజంగా ఫీల్ గుడ్ అనే ఉంటుంది. కానీ క్షేత్రస్థాయిలో వ్యతిరేకతను జగన్ పసిగట్టలేకపోతున్నారని వైసీపీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. కేవలం సంక్షేమం పైనే కాకుండా అభివృద్ధి పనులపై కూడా జగన్ దృష్టి పెడితే బాగుంటుందని సూచిస్తున్నారు. కానీ జగన్ కు చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. ముఖ్యంగా ఇసుక, మద్యం పాలసీలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి. ఇక రహదారుల పరిస్థితి ఘోరంగా ఉంది. ఇవేవీ జగన్ ఇప్పట్లో పట్టించుకునే అవకాశాలు లేవు. ఆయన దృష్టంతా హామీల అమలుపైనే ఉందంటున్నారు. పొరుగున ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దుబ్బాక ఉప ఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ఫలితాలతో మారిపోయారు. తన నిర్ణయాలను కూడా వెనక్కు తీసుకుంటున్నారు. నియంత్రిత సాగు పై ఇప్పటికే కేసీఆర్ వెనక్కు తగ్గారు. అలాగే ఎల్ఆర్ఎస్ పై కూడా పునరాలోచిస్తున్నారు. ప్రజా వ్యతిరేకతను గుర్తించి కేసీఆర్ తాను చేసిన నిర్ణయాలను వాపస్ తీసుకుంటున్నారు. అలాగే జగన్ కు కూడా ఒక దెబ్బ పడితేనే కొన్ని కీలక నిర్ణయాల్లో వెనక్కు తగ్గుతారని, తిరుపతి ఉప ఎన్నికలో ఓటమి పాలయితేనే వచ్చే ఎన్నికల్లో తాము సులువుగా గెలుస్తామని కొందరు వైసీపీ నేతలు ఆఫ్ ది రికార్డుగా చెబుతుండటం విశేషం.

# మహేష్ ఫ్యామిలీ షార్ట్ వెకేషన్ ఎక్కడ?



గ్యాప్ దొరికితే చాలు. ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లొస్తుంటాడు మహేష్. ఓవైపు షూటింగుల బిజీ ఉన్నా.. ఆ మధ్యలో వీలు చిక్కితే .. లేదా రెండ్రోజులు ఊహించని సెలవులు దొరికేస్తే వెంటనే వాటిని సద్విని యోగం చేసేస్తాడు. నమ్రత - సితార - గౌతమ్ బృందాలు వెకేషన్లకు అంతే పక్కా ప్రీప్లాన్‌తో రెడీగా ఉం టారు. ఇదిగో సూపర్ స్టార్ లేటెస్ట్ షార్ట్ ట్రిప్‌ని చూస్తే అదే అర్థమవుతోంది. ఈ సారి వెకేషన్ ఏ సాగర తీరానికి అన్నది మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. అయితే ఇంతకు ముందే ముంబై నుంచి మహేష్ హైదరాబాద్ లో దిగారు అంటూ కొన్ని ఫోటోలు బాలీవుడ్ మీడియా లో ప్రత్యక్షమయ్యాయి. ఎప్పుడు వెళ్లారో కానీ వెకేషన్‌కి తిరిగి హైదరాబాద్ శంషాబాద్ విమా నాశ్రయంలో ప్రత్యక్షమైన ఫోటోలు వైరల్ అయ్యాయి. అయితే ఇప్పుడు ఫ్యామిలీతో మరో షార్ట్ ట్రిప్‌కి వెళ్లారా? అన్నది చూడాలి. ప్రస్తుతానికి మహేష్ అండ్ నమ్రత అండ్ ఫ్యామిలీ ఫోటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారా యి. ఇకమీదట పరశురామ్ తో సర్కార్ వారి పాట చిత్రీకరణలో బిజీ కావాల్సి ఉంటుంది కాబట్టి మహేష్ ఇలా షార్ట్ ట్రిప్ ప్లాన్ చేశారని అభిమానులు భావిస్తున్నారు.

# 'వేదాలం'కు టాటా చెప్పే ఆలోచనలో మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం టాలీవుడ్ టాప్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'ఆచార్య' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ నటిస్తున్న 152వ సినిమాగా రూపొందుతున్న ఈ సినిమా పై సినీ వర్గాలలో.. మెగా అభిమానులలో అంచనాలు భారీస్థాయిలో ఏర్పడ్డాయి. ఫస్ట్ నుండి కొరటాల వరుస బ్లాక్ బస్టర్ సినిమాలతో మెగాస్టార్ చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేసాడు. తన ప్రతి సినిమాలో ఏదొక సందేశంతో మాస్-క్లాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తూనే ఉన్నాడు కొరటాల. ఇక 'సైరా నరసింహరెడ్డి' సినిమాతో ప్రేక్షకులను పలకరించిన మెగాస్టార్ 'ఆచార్య'తో త్వరలో థియేటర్లలో సందడి చేయనున్నాడు. అయితే ఆచార్య షూటింగు దశలో ఉండగానే మెగాస్టార్ లూసిఫర్ వేదాలం సినిమాలను చేస్తాడని వార్తలొచ్చాయి. అయితే తాజాగా మెగాస్టార్ లూసిఫర్ సినిమాకు పూజా కార్యక్రమం జరిపించాడు. అలాగే ఈ సినిమాను ఫిబ్రవరి నుండి సెట్స్ మీదకు తీసుకెళ్తారని అప్పుడే రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని అంటున్నారు.

ఇక లాక్డౌన్ సమయంలో చిరంజీవి తమిళ మూవీ వేదాలం సినిమాను రీమేక్ చేస్తున్నట్లు చాలా వార్తలు వచ్చాయి. నిజానికి లాక్డౌన్ సమయంలో వేదాలం రీమేక్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అంతెందుకు వేదాలం కోసం మెగాస్టార్ ఆచార్యకు కూడా కాస్త బ్రేక్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు టాక్ నడిచింది. కానీ తాజా సమాచారం ప్రకారం.. మెగాస్టార్ ఆచార్య తర్వాత వేదాలం రీమేక్ చేయడం లేదట. ఇప్పటికే మోహన్ రాజా దర్శకత్వంలో లూసిఫర్ రీమేక్ అధికారికంగా ప్రారంభించబడింది. చిరంజీవి ప్రస్తుతానికి వేదాలం రీమేక్ విషయాన్నీ పక్కన పెట్టేసాడట.

ఆ సినిమాలో హెవీ ఫైట్ సన్నివేశాలు డ్యాన్స్ నంబర్స్ ఉండటం వలన పక్కన పెట్టాడని తెలుస్తుంది. అలాగే హెవీ ఫైట్స్ డాన్స్ డిమాండ్ చేయని సినిమాలు చేయాలనుకుంటున్నారట చిరు. ఇక లూసిఫర్ చూస్తే మంచి కమర్షియల్ హంగులతో మాస్ ఎలిమెంట్స్ హీరో ఎలివేషన్స్ ఉంటుంది. కాబట్టి ఈ సినిమాలో భారీ ఫైట్స్ డాన్సులు చేసి జనాలను ఇంప్రెస్ చేయాల్సిన పనిలేదు. అందుకే వేదాలం సినిమా నుండి మెగాస్టార్ తప్పుకునే ఆలోచనలో ఉన్నట్లు ఇండస్ట్రీ టాక్.

# ఎట్టకేలకు అక్కినేని హీరోతో ఆ డైరెక్టర్ సినిమా మొదలవుతుందట!!



ఇండస్ట్రీలో ఫస్ట్ సినిమా నుండి ఇంతవరకు ఒక హిట్ కూడా అందుకోలేకపోయాడు అఖిల్ అక్కినేని. ప్రస్తుతం 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు ప్రస్తుతం ఫ్లాపుల్లో ఉన్న బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పై అక్కినేని ఫ్యామిలీ అక్కినేని అభిమానులు విపరీతంగా ఆశలు పెంచుకున్నారు. వరస ఫ్లాప్ లలో చిక్కుకున్న అఖిల్ ను బొమ్మరిల్లు భాస్కర్ సినిమా ఎంతవరకు గట్టెక్కిస్తుంది? అనేది ఇండస్ట్రీ వర్గాలలో పెద్దసవాల్ గా మారింది. అఖిల్ ఈ సినిమాలో మధ్య తరగతి యువకుడిగా కనిపించనున్నాడట. జీఏ2 పిక్చర్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు వాసు వర్మ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు గోపిసుందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. అఖిల్ తన తదుపరి సినిమా డైరెక్టర్ సురేందర్ రెడ్డితో చేయనున్న సంగతి తెలిసిందే. తెలుగు సినీపరిశ్రమలో డైరెక్టర్ సురేందర్ రెడ్డి తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకున్నాడు. సినిమా క్వాలిటీ విషయంలో అసలు కంప్రమైజ్ కాకపోవడం సురేందర్ రెడ్డి ప్రత్యేకత. సురేందర్ చివరగా డైరెక్ట్ చేసిన సినిమా 'సైరా నరసింహరెడ్డి'. మెగాస్టార్ చిరంజీవి 151వ సినిమాగా రూపొందించిన ఈ పాన్ ఇండియా సినిమా.. బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకున్నా కమర్షియల్ గా హిట్టు కాలేకపోయింది. ఇక సైరా సినిమాకు సురేందర్ ప్రశంసలు విమర్శలు రెండు అందుకున్నాడు. అయితే ఏప్రిల్ రెండో వారంలో మోస్ట్ ఎలిజిబుల్ మూవీ విడుదల కాబోతుండగా.. ఈ నెలాఖరున అఖిల్ బ్యాచిలర్ సినిమాను ఫినిష్ చేసి సురేందర్ రెడ్డి సినిమా పై ఫోకస్ చేయనున్నాడట. ఇక ఫిబ్రవరి నెలలో సురేందర్ రెడ్డి - అఖిల్ సినిమా షూటింగ్ ప్రారంభం చేసి.. మార్చి రెండోవారం నుంచి షూటింగ్ రెగ్యులర్ గా కంటిన్యూ చేసే ప్లాన్ లో ఉన్నారట సురేందర్ రెడ్డి టీమ్. ఫుల్ కామెడీ యాక్షన్ స్టోరీగా ఈ సినిమాను రెడీ చేయడానికి డైరెక్టర్ స్క్రిప్ట్ తయారు చేసాడట. ఆఫీసియల్ అనౌన్స్ మెంట్ వచ్చేవరకు వెయిట్ చేయకతప్పదు.

# క్షణం తీరిక లేని షెడ్యూళ్లతో పవర్ స్టార్



సుదీర్ఘమైన లాక్ డౌన్ అనంతరం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ నెల ప్రారంభంలో హైదరాబాద్ లో క్రిష్ దర్శకత్వం వహిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా షూటింగ్ ను తిరిగి ప్రారంభించారు. ఈ షెడ్యూల్ గురువారం (జనవరి 21) నాటికి ముగుస్తుంది. క్రిష్ తాజా షెడ్యూల్లో రెండు పాటలను చిత్రీకరించారు. తాజా సమాచారం ప్రకారం.. అయ్యప్పనమ్ కోషియం తెలుగు రీమేక్ ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభించ డానికి ముందే పవన్ కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుంటారు. ఈ రీమేక్ కోసం కొన్ని సన్నివేశాలను పూర్తి చేసిన తరువాత.. పవన్ మళ్లీ ఫిబ్రవరి 2 లేదా 3 వ వారం నుండి క్రిష్ చిత్రాన్ని తిరిగి ప్రారంభిస్తాడు. ఈ షెడ్యూళ్లను బట్టి చూస్తే.. పవర్ స్టార్ తిరిగి స్పీడ్ పెంచారని అర్థమవుతోంది. 2021 మొదటి త్రైమాసికంలో పవన్ ఎవరికీ చిక్కనంత బిజీగా ఉంటారన్నమాట. అప్పటివరకూ పొలిటికల్ షెడ్యూల్స్ ఏవి ఉన్నా వాయిదా పడినట్టే. గత మహమ్మారీ గుణపాఠాల దృష్ట్యా 2021-22 సీజన్ లో వీలున్నన్ని ఎక్కువ సినిమాల్లో నటించాలన్న ఆలోచన పవన్ కి ఉందిట. ఇప్పటికే సెట్స్ పై ఉన్నవాటిని చకచకా పూర్తి చేయనున్నారు. ఈ సీజన్ లో ఐదు సినిమాలు లైనప్ లో ఉండగా.. మరిన్ని కథల్ని ఓకే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.




# అలాంటి ప్రచారాలు వద్దు: గుణశేఖర్

రుద్రమదేవి వంటి చారిత్రాత్మక చిత్రం తీసి మెప్పించిన దర్శకుడు గుణశేఖర్ ప్రస్తుతం పౌరాణిక సినిమా శాకుంతలంపై దృష్టి సారించారు. శకుంతల క్యారెక్టర్ చేయడానికి సమంత ఓకే అనేసింది. ఇటీవల టైటిల్ మోషన్ పోస్టర్ కూడా విడుదలైపోయింది. అయితే దుష్యంతుడు ఎవరనే విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. దుష్యంతుడి పాత్రలో నటించేందుకు రానా అంగీకరించలేదని, దీంతో మలయాళ, తమిళ హీరోల వైపు గుణశేఖర్ చూస్తున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై తాజాగా చిత్ర యూనిట్ స్పందించింది. శాకుంతలం సినిమాలో ఇతర పాత్రల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని, ఇలాంటి సమయంలో ఎవరెవరి పేర్లనో ప్రచారంలోకి తీసుకురావొద్దని విజ్ఞప్తి చేసింది.

# నాని హీరోయిన్‌కు సూర్య మూవీ చాన్స్

నాని హీరోగా రూపొందిన 'గ్యాంగ్ లీడర్' సినిమాలో నటించిన ప్రియాంక మోహన్ వరుసగా కోలీవుడ్ సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంది. తెలుగులో ఈ అమ్మడు నానికి జోడీగా నటించిన గ్యాంగ్ లీడర్ లో ఈ అమ్మడు ఆకట్టుకుంది. పక్కింటి అమ్మాయి మాదిరిగా అనిపించే ఈ అమ్మడు కోలీవుడ్ లో తాజాగా సూర్య హీరోగా నటిస్తున్న సినిమాలో ఎంపిక అయ్యింది. ప్రముఖ తమిళ దర్శకుడు పాండి రాజన్ దర్శకత్వంలో రూపొందుతున్న సూర్య సినిమాలో ఈమెను ఎంపిక చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. సన్ పిక్చర్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమా కోసం తమిళ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పాండిరాజన్ మూవీ విభిన్నమైన కథలతో రూపొందుతుంది. కనుక ఖచ్చితంగా ఈ సినిమా కూడా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో అంతా ఉన్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే నెలలో సినిమా షూటింగ్ ను మొదలు పెట్టబోతున్నారట. ప్రియాంక మోహన్ సౌత్ లోనే ట్రెండ్డింగ్ లో ఉన్న హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది.

# సోనూసూద్‌కు హైకోర్టులో ఎదురు దెబ్బ!



బాలీవుడ్ నటుడు సోనూసూద్ కు ముంబై హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముంబై మునిసిపల్ కార్పొరేషన్ తనపై వేసిన కేసును కొట్టేయాలని సోనూ కోర్టును ఆశ్రయించగా.. ఆయన అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది. ముంబైలోని ఓ భవనాన్ని మునిసిపాలిటీ పర్మిషన్ తీసుకోకుండా హోటల్ గా మార్చారన్నది సోనూపై నమోదైన అభియోగం. దీంతో.. బృహన్ ముంబై మునిసిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ అనుమతి లేకుండా భవనాన్ని హోటల్ గా మార్చారని ఫిర్యాదులో పేర్కొంది బీఎంసీ. అయితే.. ఈ కేసును సవాల్ చేస్తూ సోనూ సూద్ ముంబై హైకోర్టును ఆశ్రయించగా.. పైవిధంగా తీర్పు ఇచ్చింది. కాగా.. సిటీ సివిల్ కోర్టులోనూ సోనూకు ఇదే అనుభవం ఎదురవడం గమనార్హం. సోనూ సూద్ పిటిషన్ను బాంబ్బే హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి పృథ్వీరాజ్ చవాన్ కొట్టివేశారు. జుహూలోని ఆరు అంతస్తుల భవనాన్ని ఎలాంటి అనుమతులు లేకుండానే హోటల్గా మార్చారంటూ బీఎంసీ అక్టోబరులో నోటీసులు పంపింది. ఆ నోటీసులను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు సోనూసూద్. మహారాష్ట్ర రీజియన్ అండ్ టౌన్ ప్లానింగ్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించారని పలుమార్లు నోటీసులు పంపినా సోనూసూద్ స్పదించడం లేదంటూ పోలీస్ కేసు పెట్టింది బీఎంసీ. ఐతే బీఎంసీ ఆరోపణలను సోను సూద్ ఖండించారు. నివాస భవనాన్ని హోటల్గా మార్చేందుకు బీఎంసీ నుంచి 'చేంజ్ ఆఫ్ యూజర్' అనుమతులు తీసుకున్నానని స్పష్టం చేశాడు సోనూ. అయితే.. ఇటీవల విచారణ సందర్భంలో ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోనూసూద్ అలవాటు పడ్డ నేరస్తుడని వ్యాఖ్యానించింది. బాంబే హైకోర్టుకు దాఖలు చేసిన అఫిడవిట్లో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జుహూ ప్రాంతంలో సోనూ అనధికారికంగా భవనాలు నిర్మించారని వాటిని గతంలో రెండుసార్లు కూల్చినప్పటికీ.. పద్ధతి మార్చుకోలేదని అఫిడవిట్లో వెల్లడించింది బీఎంసీ. కాగా.. హైకోర్టులో కూడా ఊరట దక్కకపోవడంతో హైకోర్టు డివిజినల్ బెంచ్ ను ఆశ్రయించడమా? లేదా సుప్రీంకోర్టుకు వెళ్లడమా? అనే ఆలోచన చేస్తున్నాడట సోనూ సూద్.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com